بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

సంపుటి 6
సంచిక 19
వార్షిక చందా 575/-రూ॥

13 మే 2021 క్రీ, శ.    13 హిజ్రత్ 1400 హి, శ.

30 రమజాన్ 1442 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا کُوۡنُوۡا قَوّٰمِیۡنَ لِلّٰہِ
شُہَدَآءَ بِالۡقِسۡطِ ۫ وَلَا یَجۡرِمَنَّکُمۡ
شَنَاٰنُ قَوۡمٍ عَلٰۤی اَلَّا تَعۡدِلُوۡا ؕ اِعۡدِلُوۡا ۟
ہُوَ اَقۡرَبُ لِلتَّقۡوٰی ۫ وَاتَّقُوا (المائدہ:9)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృడముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులై యుండుడు. ఒక జాతిపట్ల మీకుయున్న శత్రుత్వము వలన మీరు దానికి అన్యాయము చేయకుందురు గాకా! న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు బయపడుడు. (మా యిదాహ్:9)

**సంస్కరించ బడుటకు ఎల్లప్పుడు, ఎల్ల వేళల అతన్ని పర్యవేక్షించునట్టి, అతని వాక్కులను, ఆచరణలను, ఆంతర్యములను ఎరుగునట్టి ఒక అస్థిత్వంను తప్పకుండా విశ్వసించవలసి ఉంటుంది.**
**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### సమయ ఆవశ్యకత:-

నేడు ప్రజలు ధర్మ సిద్ధాంతాలను ఏ విధముగా వదిలి వేస్తున్నారో పరిశీలన దృష్టితో గమనించాలి. 20కోట్ల పుస్తకాలు ఇస్లాం ధర్మమునకు వ్యతిరేకముగా ప్రచురించ బడ్డాయి. కొన్ని లక్షల మంది క్రైస్తవ ధర్మములోకి చేరిపోయారు. ప్రతి విషయానికి ఒక హద్దు ఉంటుంది. వేసవి కాలం తరువాత అడువులలో ఉన్నటు వంటి జంతువులు కూడ వర్షం కురుస్తుందనే నమ్మకంతో ఆకాశం వైపు చూస్తుంటాయి. 1300ల సంవత్సరాల ఎండకాలం మరియు కరువు కాటకాల తరువాత నేడు ఆకాశం నుండి వర్షం కురిసింది. నేడు ఆ వర్షాన్ని ఎవరు అడ్డుకోలేరు. వర్షకాలం వచ్చిన తరువాత కురిసే వర్షాలను ఎవరు ఆపగలరు?. నేటి కాలంలో దేవునిపైనే అనుమానం కల్గునంత స్థాయిలో ప్రజల హృదయాలు సత్యం నుండి చాలా దూరముగా వెళ్ళిపోయాయి.

### దేవుని పట్ల గల విశ్వాస ప్రాముఖ్యత:-

వాస్తవాన్ని చూసుకున్నచో విశ్వాసం వలనే అన్ని రకాల సత్కార్యములకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉదా॥ ఎలుకల మందును కూడ ఒకవేళ సుద్దపిండిగా భావించినచో ఎలాంటి భయాందోళనలు లేకుండానే పిల్లలు దానిని తినేస్తుంటారు. ఒకవేళ అది విషయమని, తిన్నచో చనిపోతామనే భయాన్ని కల్గినచో దానిని నోటి వరకు కూడ ఎవరు తీసుకవెళ్ళరు. కావున మనస్ఫూర్తిగా చేయు సత్కార్య ములకు కూడ దేవుని అస్థిత్వంపై విశ్వాసం ఉండాలి. ఎందుకనగా పరివర్తనం చెందు ప్రభుత్వానికి ఒక వ్యక్తి చాటుమాటుగా ఏమి చేస్తున్నాడు? అతని ఆంతర్యంలో ఏమి ఉన్నది? అనే విషయం ఎలా తెలుస్తుంది?. ఒకవేళ ఒక వ్యక్తి బయటికి మాత్రం సద్భావంను వ్యక్తపరుస్తూ మనస్సులో కపటంను దాచుకున్నచో అతనిని ఏ ప్రభుత్వం కూడ ఏమి చేయలేదు. ప్రాపంచిక ప్రభుత్వాలలో ఏ ప్రభుత్వం పట్ల గాని, ఏ ఒక్క మానవునికి రాత్రివేళలోగాని ,పగటి వేళలోగాని, చికటిలోగాని, వెలుగులోగాని, ఏకాంతంలో గాని, నలుగురి మధ్యలోగాని, అడవులలో గాని, నగరాలలో గాని, ఇంట్లోగాని, బయటగాని ఎల్లప్పుడు ఒకే విధమైన భావనలు ఉంటాయని చెప్పలేము. అందుకే సంస్కరించ బడుటకు ఎల్లప్పుడు, ఎల్ల వేళల అతన్ని పర్యవేక్షించునట్టి, అతని వాక్కులను, ఆచరణలను, ఆంతర్యములను ఎరుగునట్టి ఒక అస్థిత్వంను తప్పకుండా విశ్వసించవలసి ఉంటుంది. ఎందుకనగా వాస్తవానికి అంతర్గతం, బహిర్గతం ఒకే విధముగా ఉన్నప్పుడే చేసే పనులను సత్కార్యములంటారు. అతని మనస్సు మరియు ఆలోచనలు ఒకే విధముగా ఉండాలి. అప్పుడే అతడు ఈ భూమిపై దేవదూతల వలే నడుచును. ఇలాంటి ప్రభుత్వంలో ఒక నాస్తికుడు అంతటి ఉత్తమ లక్షణాలను పొందలేడు. ఎందుకనగా ఫలితాలన్నియు విశ్వాసానుసారమే వెలువడును. ఈ క్రమంలోనే ఒక వ్యక్తి పాముల పుట్టను చూస్తూ కూడ అందులో ఎలా తన వ్రేలును పెట్టగలడు. అదే విధముగా ఒక మోతాదులో ఆస్ట్రా కినియా అనే విషం ఉన్నదని తెలిసినప్పుడు అది చంపుతుందనే నమ్మకం మనకు ఉంటుంది. దానిపై ఉన్న విశ్వాసం వలనే దానిని మనం రుచి చూడము. పైగా మరణం నుండి కాపాడుకుంటాము. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 285, ప్రచురణ ఖాదియాన్ , 2018).

దుఆయే ఒక గోప్యమైన క్రియాశీలతని, దాని ద్వారనే ఇతర క్రియాశీల మార్గాలు తెరుచుకుంటాయని భావించని వారందరు మూర్ఖపు ఆలోచనలు కల్గియున్నవారే.

ఎలాంటి ప్రయత్నాలు చేయని వ్యక్తి దుఆలు కూడ సరిగా చేయలేడు. పైగా దేవుని పరీక్షించాలని చూస్తుంటాడు. అందుకే దుఆ చేయుటకు ముందు అన్ని రకాలుగా ప్రయత్నించాలి. దుఆ అర్థము ఇదే. అందుకే మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది. ఏదో ఒక క్రియాశీలత వలన సంస్కరణకు కావలసిన మార్గములు తెరుచుకుంటాయి. కావున దుఆ చేసిన తరువాత మరల ప్రయత్నాలు చేయవలసిన అవసర ఏముందని? వాదించే వారు ఈ సందర్భమును ఒక్కసారి ఆలోచించాలి. దుఆయే ఒక గోప్యమైన క్రియాశీలతని, దాని ద్వారనే ఇతర క్రియాశీల మార్గాలు తెరుచుకుంటాయని భావించని వారందరు మూర్ఖపు ఆలోచనలు చేయువారే. అందుకే ఇయ్యాక నఅబుదు అను దుఆ పదం ఇయ్యాక నస్తయీన్‌కు ముందుకు వచ్చి ఈ విషయాన్నే వివరముగా తెలియ జేయడం జరిగింది.మొత్తానికి మనం సాధరణముగా దేవుని సాంప్రదాయంను చూస్తూనే ఉంటాము. అతడే మార్గాలను తెరుచును. చూడండి దాహంను తీర్చుటకు మంచినీటిని, ఆకలిని తీర్చుటకు అహారాన్ని స్వయముగా అతడే ఏర్పాటు చేసినాడు. కాని ఇవి కూడ క్రియాశీలతను ఆధారము చేసుకొనియే ఏర్పాటు చేసెను. కావున ఈ క్రీయశీల పరంపర నిర్విర్యావముంగా కొనసాగుతూనే ఉంది. పైగా ఈ మానవక్రీయశీలత తప్పనిసరి. ఎందుకనగా అల్లాహ్ తాలాకు రెండు పేర్లు గలవు. మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ గారు తెల్పినట్లు కానల్లాహు అజీజన్ హకీమఅ. (నిసా: 159). అందరి మన్ననలు పొందినవాడు, అందరి పనులు చేసిపెట్టును. వివేకవంతమైనవాడు. అనగా మయస్ఫూర్తిని ఆధారము చేసుకొని సరైన విధానములో , చక్కగా చేసిపెట్టును. చూడండి పశు పక్షాదులన్ని రకరకాల ప్రత్యేకతలను కల్గి ఉంటాయి.......... అకారణముగా మలము వచ్చునట్లు లేదా మంచినీరు లేకుండానే దాహం తీర్చునట్లు ఏర్పాట్లు చేయుశక్తి అల్లాహ్‌కు ఉన్నప్పటికి అతడు తన అద్భుత శక్తులను మీకు పరిచయం చేయాలని భావించాడు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ముగ్గురు ప్రముఖ అనుచరుల వీరమరణం:-

(1246) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జైద్ రజి పతాకమును తీసుకు న్నారు. వారు కూడ అమరులైనారు. ఆ తరువాత జాఫర్ రజి పతాకమును తీసుకు న్నారు, వారు కూడ అమరులైనారు. ఆ తరువాత అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి పతాక మును తీసుకున్నారు, వారు కూడ అమరు లైనారు. (హుజూర్(స)ఈ విషయాన్ని తెల్పుచు న్నప్పుడు) హుజూర్ (స) పరిస్థితిని చూసినచో వారి (స) కన్నుల వెంబడి కన్నీరు కారుచు ండెను. ఆ తరువాత ఖాలిద్ బిన్ వలీద్ రజి సైన్యాధికారి కాకుండానే ఆ పతాకమును తీసు కుంటారు ఫలితముగా విజయము వారికి లభించును.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. ఈ కథనము సిరియా సరిహద్దులలో జరిగిన మౌతా యుద్ధంను గూర్చి తెల్పుచున్నది. ఈ యుద్ధం కొరకు స్వతంత్ర బానిసైన హజ్రత్ జైద్‌రజి బిన్ హారిసా సైన్యాధ్యక్షులుగా నియమి ంచబడ్డారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం “ఒకవేళ వారు అనగా జైద్ రజి అమరులైనచో హజ్రత్ జాఫర్ రజి సైన్యాధ్యాక్షుడిగా కొనసాగును. ఒకవేళ వారు రజికూడ అమరులైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి సైన్యాధ్యాక్షులుగా కొనసాగెదరు” అని తెలిపారు. ఆ యుద్ధంలో ముస్లిం సైనికులు 3000ల మంది పాల్గొనగా, శత్రువుసైన్యంలో ఒక లక్ష మంది ఉన్నారు. ఈ ముగ్గురు గొప్పవారైన, వైభవంతులైన అనుచరులు ఆ యుద్ధంలో ఒకరి తరువాత మరొకరు అమరులైనారు. చివరికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి నాయకత్వంలో ముసల్మానులకు విజయం చేకూరినది. పైన పేర్కొనబడిన ముగ్గురు అనుచరుల అమరత్వం గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ స్వప్నం లేదా దైవవాణిల ద్వారా తెలుసుకొని ఆ ఘటన జరుగడానికి ముందే తెలియజేశారు. ఆ స్వచ్ఛత, స్వాభిమానునలైన అనుచరరులు వీడిపోతున్నారనే బాధతో హుజూర్ (స) కన్నులలో నుండి కన్నీరు కారాయి. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, సంపుటి 2, ప్రచురణ ఖాదియాన్ 2006).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపవాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఆలా మిన్ సౌమి రమజాన్."** లేదా **" నవఅయితు బి సౌమిన్ ఘదన్ "** అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్ధతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్దతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం అని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్ఖిక అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసమే ఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంధ పరమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్చవ్యాది గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం మరల రమజాన్ మాసంను పొందుభాగ్యము మనకు లభించినది. కేవలం రమజాన్ మాసంను పొందడం, ఆ మాసమును గడపడం మాత్రమే సరిపోదు, లేదా కేవలం సహరి భుజించి ఉపవాస వ్రతమును ప్రారంభించి, సాయంత్రము ఇఫ్తారితో ఉపవాసంను వీడడమే ఉపవాసల ఉద్దేశము కాదనే విషయంను మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

ఆ తరువాత ఖుర్ఆన్ ప్రాధాన్యత మరియు అవతరణకు చెందిన ముఖ్య విషయాలను గూర్చి ప్రస్తావిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఆ గ్రంథమును పఠిస్తూ, అందుకు అనుగుణముగా నడుచుకున్నచో మనకు సన్మార్గమును మరియు మన విశ్వాసమును పటిష్టము చేయుటకు కారణమగును.

దుఆ చేయువారి మనస్సు నీటి వలే కరిగి దేవుని సన్నిధిలో వర్షించాలి. ఆపై తమ బలహీనతలు, తప్పిదాలు దూరమవడం కోసం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి శక్తిని, మన్ననలను పొందాలి. ఈ స్థితినే ఇతర పదాలలో మరణం కూడ అంటారు.

ఏ విధముగానైతే ప్రవక్తల ద్వారా వేలాది అద్భుతాలు బహిర్గతం అవుతాయో, ఏ విధముగానైతే దైవజనులు వారి కాలంలో విచిత్రమైన మహిమలను ను ప్రదర్శిస్తుంటారో వాటి అసలు కారకం దుఆయే. అనేకులు ఈ దుఆల ప్రభావాల వలనే దేవుని రకరకాల మహిమలను, అద్భుతాలను ప్రదర్శిస్తుంటారు.

కావున నేటి రమజాన్ మాసంలో ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ దుఆను అధికముగా యాచించవలెను. అల్లాహ్ తాలా మనలను సన్మార్గములో నడిపించు గాకా!. మన హృదయాలను కూడ పవిత్రం చేయుగాకా!, నిజమైన ఆరాధకులను చేయుగాకా!, అల్లాహ్ తాలా దాసుల హక్కులను చెల్లించువారలను చేయుగాకా!, అంతేగాని నేటి రోజులలో తీవ్రవాదులు చేస్తున్నట్లు దౌర్జన్యం చేయువారలము కాకూడదు. వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్తల పేరున దౌర్జన్యాలు చేస్తున్నారు. అల్లాహ్ తాలా ఇలాంటి దుష్టుల చేతి నుండి కూడ ప్రతిఒక్కరిని కాపాడుగాకా!.

దుఆల ఆమోదంను గూర్చిన నిబంధనలను గూర్చి వివరిస్తూ వారు (అ) ఇలా తెల్పినారు: " దుఆలు ఆమోదింపబడుటకు కూడ కొన్ని నిబంధనలు ఉంటాయనే విషయాన్ని కూడ మనస్ఫూర్తిగా అంగీకరించాలి. వాటిలో కొన్ని దుఆలు చేయువారి కొరకు గలవు. మరికొన్ని దుఆలు చేయించువారి కొరకు గలవు. దుఆలు చేయించేవారు తప్పకుండా దైవభీతిని, దైవాక్రోశంను దృష్టియందుంచుకోవాలి.

ఒకవేళ మానవుని ఆధ్యాత్మిక దృష్టి చూడడం ప్రారంభించినచో సృష్టించబడిన ఈ వస్తువులన్నింటిని ఒక ఆస్తిక శాస్త్రవేత్త, అల్లాహ్ తాలాను విశ్వసించునట్టి ఒక శాస్త్రవేత్త అతడు కనుగొన్న ప్రతి వస్తువును లేదా ప్రతి నూతన అవిష్కరణలను చూసిచ పరిశీలించి వాటి నుండి అల్లాహ్ తాలా ఉనికికి ఒక నిదర్శనంను పొందేవాడు, ఫలితముగా అతని విశ్వాసం కూడ పటిష్టమయ్యేది.

ఇయ్యాక నఅబుదూ తెలియజేయునదేమనగా, ఓ సకల లోకాల సంరక్షకుడా! నీవు ముందుగా అనుగ్రహించిన అనుగ్రహాలను వృధా చేయలేదు, నాశనం చేయలేదు. అదే విధముగా ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్‌లో మానవుడు అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన దివ్యజ్ఞానం యాచించవలెను. ఎందుకనగా అతని అనుగ్రహం, కరుణ మానవునికి చేయుతను అందించనిచో బలహీన మానవుడు అంధాకారంలో, చిమ్మని చీకట్లో చిక్కుకొని పోతాడు. ఫలితముగా అతడు దుఆలే చేయలేడు.

ఒకవేళ అనుగ్రహాలను సరిగా వినియోగించుకోనిచో దుఆలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. పైగా దురదృష్టం, ఎడబాటు మానవునికి చేకూరును. కావున మనం ఈ విషయంలో చాలా ఆలోచించి ప్రయత్నించాలి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 ఏప్రిల్ 2021, (16 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ○ اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ مِسْكِيْنٍ ؕ فَمَنْ تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهٗ ؕ وَاَنْ تَصُوْمُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ○ شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ؕ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۫ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ○ وَاِذَا سَاَلَكَ عِبَادِيْ عَنِّيْ فَاِنِّيْ قَرِيْبٌ ؕ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلْيَسْتَجِيْبُوْا لِيْ وَلْيُؤْمِنُوْا بِيْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ ○ (البقرۃ:184 تا 187)

ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది. (ఈ ఉపవాస నియమము) నిశ్చిత దినములకే పరిమితమైనది, కాని మీలో ఎవరైన అనారోగ్యముతో గాని, ప్రయాణమునందు గాని ఉన్నచో (ఆ దినములలో ఉపవాసము చేయక) మరెప్పుడైనను ఉపవాసమును పాటించి ఆసంఖ్యను పూర్తి చేయవలెను. సామర్థ్యమున్న వారు ఒక పేదవానికి అన్నము తినిపించుట పరిహారము. ఎవ్వరైన సత్కార్యము చేసినచో అది అతనికి చాలా మంచిది. మీరు తెలిసి ఉపవాస నియమము పాటించినచో అది మీకు ఇంకా మంచిది. మానవులకు హితోపదేశముగా సృష్టమైన నిరూపణములతో, సత్యార్యముల తారతమ్యయును వివరించు అంశములతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవరైనను ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. అనారోగ్యముగా ఉన్న వారు, ప్రయాణములో ఉన్నవారు తదుపరి దినములలో ఉపవాస నియమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెయును. మీకు సౌకర్యము కలిగించుట అల్లాహ్ ఉద్దేశము కాని, మీకు కష్టము కలిగించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుడు. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమను కొనియాడుడు. నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినపుడు నిశ్చయముగా నేను సమీపంలోనే ఉందును. నన్ను పిలుచుచు ప్రార్థించు వాని ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గము నవలంబించుటకు సావధానులై నా ఆదేశమును వినవలెయును. నా యందు విశ్వాసముంచ వలెయును. (అల్ బఖ్రహ్: 184-187).

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం మరల రమజాన్ మాసంను పొందుభాగ్యము మనకు లభించినది. కేవలం రమజాన్ మాసంను పొందడం, ఆ మాసమును గడపడం మాత్రమే సరిపోదు, లేదా కేవలం సహరి భుజించి ఉపవాస వ్రతమును ప్రారంభించి, సాయంత్రము ఇఫ్తారితో ఉపవాసంను వీడడమే ఉపవాసల ఉద్దేశము కాదనే విషయంను మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ ఉపవాసంలతో పాటు, ఈ ఉపవాసములను ఆధారము చేసుకొని అల్లాహ్ తాలా మనలో ఒక పవిత్రమైన మార్పును ఏర్పర్చుకోవాలని ఆదేశించాడు. ఉపవాసములను ఆధారము చేసుకొని అల్లాహ్ తాలా మనకు కొన్ని ఆదేశాలను ఇవ్వడం జరిగింది. వాటి ఫలితముగా, వాటిని అనుసరించి నడుకోవడం వలన మనకు తన సాన్నిహిత్యంను, దుఆలను ఆమోదంను గూర్చిన శుభవార్తను అందించాడు. వాటిలోని కొన్ని సూక్తులను నేను మీ ముందు చదివి వినిపించాను. నేను చదివి వినిపించిన సూక్తులలో అల్లాహ్ తాలా ఉపవాస దీక్షల విధులపై

శ్రద్ధను కల్పించాడు. అదే విధముగా ఈ విషయాన్ని కూడ తెలియజేశాడు. ఒకవేళ ఎవరైన అనారోగ్యముతో ఉన్నచో మరేదైన ధర్మబద్ధమైన కారణం ఉన్నచో వారికి ఉపవాసాల నుండి మినహాయింపు ఉంటుంది. కావున వారు తదుపరి రోజులలో ఆ ఉపవాసాలను పూర్తి చేయవలెను. లేదా అందుకు ప్రతిఫలముగా ఫిదియాను చెల్లించవలెను. ఈ ఫిదియా ఒకవేళ మిగిలిన ఉపవాసములను పూర్తిచేయలేని వారు, లేదా చాలా కాలముగా కొనసాగు అనారోగ్యము గలవారు చెల్లించవలెను. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, తదుపరి రోజులలో ఉపవాసములను పూర్తి చేయు సామర్థం ఉన్నవారికి ఒకవేళ ఆర్థిక పరిస్థితలు బాగుగా ఉన్నచో వారు ఫిదియాను చెల్లించినచో అది వారికి ఇంకా మేలు చేయును.

ఆ తరువాత ఖుర్‌ఆన్ ప్రాధాన్యత మరియు అవతరణకు చెందిన ముఖ్య విషయాలను గూర్చి ప్రస్తావిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఆ గ్రంథమును పఠిస్తూ, అందుకు అనుగుణముగా నడుచుకున్నచో మనకు సన్మార్గమును మరియు మన విశ్వాసమును పటిష్టము చేయుటకు కారణమగును. పైగా అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకోవడానికి, అల్లాహ్ తాలా పంపించిన బొధనలను అర్థం చేసుకోవడానికి కూడ తోడ్పడును. ఆ తరువాత మనకు ఒక శుభవార్తను అందించాడు. అదేమనగా, ఓ ప్రవక్త (స)! నా దాసులకు ఈ విషయాన్ని తెలియజేయుము. నేను వారి సమీపంలోనే ఉన్నాను. దుఆలను ఆలకిస్తాను, ఆమోదిస్తాను. రమజాన్ మాసంలో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా క్రింది ఆకాశమునకు వచ్చును. అనగా తన దాసుల దుఆలను చాలా అధికముగా ఆలకించును. కాని అల్లాహ్ తాలా మరల ఇలా తెల్పుచున్నాడు. ఒకవేళ మీరు మీ దుఆలు ఆలకించాలని భావిస్తున్నచో మీరు కూడ నా ఆదేశాలను పాటించవలసి ఉంటుంది. నేను ఆదేశించిన ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవాలి. కేవలం రమజాన్ మాసంలోనే కాకుండా ఇతర రోజులలో కూడ సత్కార్యములను ఆచరిస్తూ జీవితంలోని శాశ్వత భాగంగా మార్చుకోవలెను. తమ విశ్వాసాలను పటిష్ట పర్చుకోవాలి. కావున దుఆలను ఆమోదింప చేసుకోవడానికి కూడ కొన్ని నిబంధనలు గలవు. కావున మనం ఆ నిబంధనల మేరకు మన దుఆలను సరిదిద్దుకున్నచో అల్లాహ్ తాలాను కూడ మనకు సమీపంలో ఉన్నట్లుగా, దుఆలను ఆమోదించువాడిగా మనం చూసేదము.

ఇప్పుడు నేను దుఆలను ఆధారము చేసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు చెందిన కొన్ని ఉపదేశాలను మీ ముందు ప్రస్తావించెదను. అదే విధముగా దుఆల ప్రాధాన్యత మరియు మనం మన నడవడికను చక్కదిద్దుకొను విషయము, దుఆల నిబంధనలు, వాటి వాస్తవికత, వాటి ఆంతర్యములను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విషయాలలో కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను. మనలో అనేకులు సాధారణ స్థాయిలో దుఆలు చేస్తూ తమ దుఆలను అల్లాహ్ తాలా ఆమోదించలేదని ఫిర్యాదుల చేస్తుంటారు. దాని అర్థమేమనగా, మనం అల్లాహ్ తాలాకు ఒక పనిని అప్పగించాము. కాని అతడు ఆ పనిని చేయలేదు. అనగా నవూజ్ బిల్లాహ్ అల్లాహ్ తాలా ఆ పనులు చేయుటకు వారు చెప్పినట్లు చేయువాడని అర్థం. వారు నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటారు, ఏ విధముగా కావాలనుకుంటే ఆ విధముగా కోరుకుంటారు, వారి నడవడిక ఏ విధముగా ఉన్నప్పటికి అల్లాహ్ తాలా మాత్రం వారి దుఆలను ఆలకించాలని భావిస్తుంటారు. ఇలా ఎన్నడు జరుగదని అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేశాడు. ముందుగా మీరు నా ఆదేశాలను పాటించాలి. మీ నడవడికను ఖుర్‌ఆన్ బోధనలకు అనుగుణముగా మార్చుకోవలెను. రమజాన్ మసంలో సత్కార్యములు చేయు వాతవరణం నెలకొన్నప్పుడు, పాఠాలు, అభ్యాసాల పరంపర కొనసాగుచున్నప్పుడు నా ఆదేశాలను మరియు మార్గదర్శకాలను శ్రద్ధగా గమనించుము. పరిశీలించుము. ఏకాగ్రతతో వినుము, అందుకు అనుగుణముగా ఆచరించుము అని తెల్పుచున్నాడు. మీ విశ్వాసం ఎంత పటిష్టముగా ఉన్నదో ఒక్కసారి మీ విశ్వాసాన్ని పరిశీలించి చూసుకొనుము. ఏదేని కష్టములో చిక్కుకున్నప్పుడు, మరేదైన సమస్య ఎదురైనప్పుడు మీ విశ్వాసంలో ఏమైన ప్రకంపనాలు వస్తున్నాయా?. మొత్తానికి ఇది ఒక గొప్ప అంశం, ఇందులో మొదట ముందడుగు వేయాలి. అలా తీవ్రస్థాయికి చేరుకున్నప్పుడు అల్లాహ్ తలా కరుణ కటాక్షములు ఉత్తేజితమై అతని అనుగ్రహం ప్రవహిస్తుంది. కావున ఈ విషయాన్ని నచ్చజెప్పడం కూడ చాలా ముఖ్యం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు:

" దుఆ ఇస్లాం యొక్క ప్రత్యేక గౌరవం. ముసల్మానులు దుఆను చూసి గర్విస్తుంటారు. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దుఆ అనగా కేవలం పదాలు పలకడం కాదు. నిజానికి దుఆ అనగా మనస్సు మొత్తం ధైవభీతితో నిండిపోవాలి. దుఆ చేయువారి మనస్సు నీటి వలే కరిగి దేవుని సన్నిధిలో వర్షించాలి. ఆపై తమ బలహీనతలు, తప్పిదాలు దూరమవడం కోసం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి శక్తిని, మన్ననలను పొందాలి. ఈ స్థితినే ఇతర పదాలలో మరణం కూడ అంటారు. ఈ స్థితి ఎప్పుడైతే ఏర్పడుతుందో అప్పుడే ఆమోదింపబడుటకు ద్వారాలు తెరుచుకుంటాయని మరియు చెడుల నుండి కాపాడుటకు సత్కార్యములను క్రమ బద్ధముగా కొనసాగించుటకు ఒక ప్రత్యేక బలము, అనుగ్రహము, స్థిరత్వములు అనుగ్రహింప బడుతాయనే నమ్మకాన్ని ఏర్పర్చుకోవాలి. ఈ మధ్యమే అన్నింటి కంటే గొప్ప మాధ్యము." (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 263, ఎడిషన్ 1984).

ఇది దుఆల విధానం. అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందునట్టి మార్గం. దుఆలను ఆమోదింపజేసుకొను పద్ధతి. పాపముల నుండి రక్షింపబడు దారి. మన పాపములు క్షమించబడ్డాయని, అల్లాహ్ తాలా మనపట్ల అభిష్టాన్ని కల్గియున్నాడని మనకు ఎలా తెలుస్తుంది? అనే ప్రశ్నలు నేటి కాలంలో సాధారణమైపోయాయి. ఈ ఆంశంను గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక విధానపరమైన విషయాన్ని తెలియజేశారు. అదేమనగా, ఒకవేళ అల్లాహ్ తాలాతో నిజమైన అనగా శాశ్వతమైన అనుబంధం ఏర్పడినచో, ఇందుకోసం మానవుడు నిజమైన ప్రయత్నం చేసినచో అప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చెడుల నుండి దూరముండినట్టి స్థిరత్వమును ప్రసాదించును. ఫలితముగా కేవలం చెడుల నుండి దూరము ఉండడమే కాకుండా సత్కార్యములు కూడ చేయునట్టి, నిరంతరముగా సత్కార్యములు చేయునట్టి శక్తిని ప్రసాదించును. ఒకవేళ ఇలా వ్యవహరించబడనిచో మానవుడు దేవుని అనుగ్రహాన్ని పొందానని చెప్పుకోలేడు. కావున ఈ స్థాయి మేరకు ఆలోచించినప్పుడే, అందుకు అనుగుణముగా నడుచుకున్నప్పుడే మానవుడు నిజమైన ఆరాధకుడు కాగలడు. ఇందుకోసం మనం ఈ రమజాన్ మాసంలో తప్పకుండా ప్రయత్నించవలెను.

నేను ముందుగా తెల్పినట్లుగా దుఆల విషయంలో నేను మీ ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని ఉపదేశాలను మీ ముందు ప్రస్తావించెదను. దుఆల ఆమోద ఆంశంను గూర్చి ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు. " దుఆలు ఆమోదింపబడు ఆంశం వాస్తవానికి దుఆలకు చెందిన ఆంశంలోని ఒక భాగమే. కావున ఎవరైతే వాస్తవాన్ని సరిగా అర్థం చేసుకోలేరో వారు దాని ఇతర ఆంశాలను అర్థం చేసుకోవడంలో కూడ సమస్యలు ఏర్పడవచ్చును. చివరికి వారు మోసపోవచ్చును. " ఏదేని విషయాన్ని తెలుసుకొనుటకు ముందు దాని వాస్తవికతను తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఒకవేళ దాని వాస్తవికతయే అర్థం చేసుకోలే పోయినచో ఆయా ఆంశంను గూర్చి ఎన్ని వివరణలు, ఎన్ని విశ్లేషణలు, ఎన్ని విపులీకరణలు చదివిన ఆ ఆంశం అర్థంకాదు. మరల ఇలా తెలిపారు:. "... దుఆ ఆంతర్యమేమనగా, ఒక సద్భావన గల దాసుడికి మరియు అతని సంరక్షకుడి మధ్య ఒక అనుబంధ ఆకర్శన ఏర్పడి ఉండాలి." అనగా ఆకర్శింపబడు ఒక అనుబంధం ఏర్పడాలి. "అనగా ముందు దేవుని కరుణాతత్వం దాసున్ని తన వైపు ఆకర్షించుకోవాలి. ఆ తరువాత దాసుని స్వచ్ఛమైన ప్రయత్నాల వలన దేవుడు తన దాసునికి దగ్గరకావలెయును." ఒకవేళ దాసుడు స్వచ్ఛతతో, స్వచ్ఛమైన మనస్సుతో ప్రయత్నించినచో దేవుడు తన దాసునికి దగ్గరవుతాడు. " దుఆ స్థితిలో ఆ అనుబంధము ఒక ప్రత్యేకమైన స్థాయిని చేరుకొని ఒక అద్భుతాన్ని సృష్టిస్తుంది." చిత్రవిచిత్రమైన ప్రత్యేకతలు బహిర్గతమవుతాయి. "ఏ స్థితిలోనైన దాసుడు ఏదేని తీవ్రసమస్యలలో చిక్కుకున్నచో పూర్తి నమ్మకం, గట్టి విశ్వాసంతో అమితమైన అభిమానం, పూర్తి విధేయతలతో, శక్తులన్నింటినని కూడగట్టుకొని దేవుని ముందు మోకరిల్లిచూ, ఎంతో వివేకంతో , నిర్లక్ష్యపు తెరలను చీల్చుకుంటూ అంకితభావపు మైదానాలలో ముందుకు సాగినప్పుడు, తనకు ఎదురుగా దేవుని ఆస్థానం ఉండడాన్ని మరియు అతనికి ఎవ్వరు కూడ సాటిలేకపోవడాన్ని చూస్తుంటాడు. అప్పుడు దాసుని ఆత్మ దేవుని ఆస్థానంలో మోకరిల్లుతుంది. " అప్పుడు అతనికి కేవలం దేవుడు ఒక్కడే కనిపిస్తాడు. మిగిలినవన్ని మాయమైపోతాయి. అతని దృష్టిలో ప్రపంచానికి ఏ మాత్రం విలువ ఉండదు. ఏ వస్తువుకు కూడ ఎలాంటి విలువు ఉండదు. కేవలం దేవుడు ఒక్కడే కనిపించు స్థితి చేరుకుంటాడు. దేవున్ని చూడగానే అతని ఆస్థానంలో దాసుని ఆత్మ మోకరిల్లుతుంది. " దాసునిలో ఉన్నటువంటి ఆకర్శించు శక్తి అల్లాహ్ తాలా అనుగ్రహాలను సేకరించడం మొదలు పెడుతుంది." దాసుడిలో కూడ ఆకర్శించు శక్తిని అంతర్లీణం చేయడం జరిగింది. ఆ శక్తి దేవుని అనుగ్రహాలను సమకూర్చుకోవడం మొదలు పెడుతుంది. " అప్పుడు అల్లాహ్ తాలా ఆ పనిని పూర్తి చేయుటవైపు తన దృష్టిని మళ్ళించును. అతని దుఆల ప్రభావం ఆపనిని ప్రభావితం చేయు వస్తువులన్నింటిపై పడుతుంది.

" ఆ పనిని పూర్తి చేయుటకు కావలసిన ప్రాథమిక వనరులు ఏవైతే ఉన్నాయో, అందుకు ఏ సామాగ్రి అవసరం ఉండునో, ఏ ఋగ్మతల అవసరం ఉండునో వాటిపై అల్లాహ్ తాలా తన ప్రభావాన్ని చూపును. "ఫలితముగా అతని అవసరాన్ని తీర్చునట్టి సామాగ్రి ఏర్పడుతుంది. ఉదా॥ ఒకవేళ అతడు వర్షం కోసం దుఆ చేసినచో ఆ దుఆ ఆమోదించబడిన తరువాత వర్షానికి కావలసినటు వంటి బాహ్య పరిణాలు కూడ దుఆల ప్రభావం వలన సమకూరుతాయి. ఒకవేళ కరువు కాటకాల కోసం శపించినచో సర్వ శక్తివంతుడైన అల్లాహ్ అందుకు వ్యతిరేక పరిణామాలను సృష్టించును."

మరల ఇలా తెల్పుచున్నారు: '... ఏ విధముగానైతే ప్రవక్తల ద్వారా వేలాది అద్భుతాలు బహిర్గతం అవుతాయో, ఏ విధముగానైతే దైవజనులు వారి కాలంలో విచిత్రమైన మహిమలను ను ప్రదర్శిస్తుంటారో వాటి అసలు కారకం దుఆయే. అనేకులు ఈ దుఆల ప్రభావాల వలనే దేవుని రకరకాల మహిమలను, అద్భుతాలను ప్రదర్శిస్తుంటారు. " (బర్కాతుద్దుఆ, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 9-10).

పవిత్ర ఖుర్ఆన్ కూడ అనేక రకాల భవిష్యవాణులతో నిండియున్నది. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో కూడ అనేక భవిష్యవాణులు పూర్తిగావించబడడాన్ని, అనేక వాగ్దానాలు నెరవేర్చబడడాన్ని మనం చూస్తునే ఉన్నాము. అనేక మంది సత్పుర్షులకు సత్య స్వప్నాలు కనిపించాయి. అవి పూర్తి గావించబడ్డాయి. దుఆల ప్రభావాలు కూడ బహిర్గతమయ్యాయి. ఇవన్నియు ఇన్ని విధాలుగా పూర్తిగావించబడడానికి గల కారణం దాసుడు స్వచ్ఛతతో అల్లాహ్ తాలా ఆస్థానంలో మోకరిల్లడం. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను వివరిస్తూ ఈ విధముగా తెలిపారు: " వల్లజీన జాహదూ ఫీనా లనహ్దియన్నహుం సుబులన (అన్‌కబూత్: 70) అనగా ఎవరైతే మా మార్గంలో (నడుచుటకు) ప్రయత్నించెదరో మేము వారికి మా మార్గములను చూపెదము అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు." ప్రయత్నించడం అనేది ముందుగా భక్తుడు చేయాలి. మీరు ముందుగా ప్రయత్నించాలి. "ఇది నిబంధన. మరొవైపు ఈ దుఆకూడ నేర్పించడం జరిగింది. ఇహ్దినస్సిరాతల్‌ముస్తఖీమ (ఫాతిఆ: 6)" మీరు ప్రయత్నించినచో నేను నా మార్గములను చూపిస్తాను అని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. కావున మరొవైపు ఈ దుఆను నేర్పించాడు. అనగా ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ అనగా మాకు సన్మార్గపు మార్గమును చూపించుము. " అందుకే మానవుడు ఈ విషయాన్ని దృష్టియందుంచుకొని నమాజ్‌లో మనస్ఫూర్తిగా దుఆలు చేయవలెను. " రోదిస్తూ దుఆలు చేయవలెను. "ఆపై ప్రగతిని సాధిస్తూ, దివ్యదృష్టిని పొందిన వారిలో తాను కూడ చేరుకుంటాను అని నమ్మకాన్ని పెంచుకోవాలి. అంతేగాని ఈ ప్రపంచం నుండి అంధుడిగా, ముందుచూపు రహితుడుగా వెళ్ళిపోకూడదు. అందుకే మరల ఇలా తెలుపడం జరిగింది. మన్ కాన ఫి హాజిహిఇల్ ఆఅమా ఫహువ ఫిల్ ఆఖిరతి ఆఅమా (బనీ ఇస్రాయిల్: 73) అనగా ఈ ప్రపంచంలో ఎవరైతే అంధులుగా ఉంటారో వారు పరలోకంలో కూడ అంధులుగానే ఉంటారు. " (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 20, ప్రచురణ లండన్) అనగా ఆధ్మాత్మికముగా అంధులు. ఎవరైతే ఈ ప్రపంచ సాధనలోనే మునిగిపోయి అల్లాహ్ తాలా గుర్తించకుండా ఉంటాడో, దుఆల వాస్తవికతను గ్రహించకుండా ఉంటాడో, దుఆల ప్రభావాలను గ్రహించకుండా ఉంటాడో, ప్రపంచంలోనే మునిగి ఉన్నచో అలాంటి వారు పరలోకంలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందలేరు. అందుకే వారు (అ) ఇలా తెల్పుచున్నారు. ఈ ప్రపంచం నుండే పరలోకానికి ఏర్పాట్లు చేసుకోవాలి. మరల వారు ఇలా తెలిపారు: '..... లక్ష్యమేమనగా ఆ ప్రపంచాన్ని సందర్శించుకొనుటకు ఈ ప్రపంచం నుండే మనం కన్నులను తీసుకపోవలసి ఉంటుంది." పరలోకంలో అల్లాహ్ తాలా అనుగ్రహాలను చూడాలనుకున్న వారు ఈ లోకంలో నుండే పరలోకమును చూచుటకు కావలసిన కన్నులను తీసుకపోవలసి ఉంటుంది. " పరలోక అనుభూతిని పొందుటకు ఈ లోకంలో నుండే జ్ఞానేంద్రియాలను సిద్ధం చేసుకొని వెళ్ళవలసి ఉంటుంది. అలాంటప్పుడు అల్లాహ్ తాలా వాగ్దానం చేసి పూర్తి చేయడని ఎవరైన ఆలోచించగలరా?. " మరల ఇలా తెలిపారు: " అంధుడనగా ఆధ్యాత్మిక అనుభూతులు, ఆధ్యాత్మిక పరిజ్ఞానం లేనివారు. ఒకవ్యక్తి ముసల్మానుల కుటుంబంలో జన్మించడం వలన గ్రుడ్డిగా నమ్ముతాడు." గ్రుడ్డిగా నమ్ముతుంటాడు, ఆ విషయంలో కేవలం నామమాత్రపు విశ్వాసం ఉంటుంది. తమ పూర్వీకులను చూస్తూ అనుసరిస్తూంటాడు. స్వయముగా ఎలాంటి సత్కార్యములు చేయడు, కాని కుటుంబీకులు నడుస్తున్నారు కావున నడుస్తుంటాడు, పైగా ముసల్మానుల కుటుంబాలలో జన్మించినందున తాను కూడ ముసల్మానుడిగానే భావిస్తుంటాడు. "ఫలితముగా ముసల్మానుడు అనబడుతాడు. మరొవైపు మరొక వ్యక్తి క్రైస్తవ కుటుంబంలో జన్మించి క్రైస్తవుడిగా చలామణి అవుతుంటాడు. ఆ కారణం చేతనే ఇలాంటి వారికి అల్లాహ్, ప్రవక్తలు, మరియు ఖుర్ఆన్ గ్రంథాలపై సరైన గౌరవ మర్యాదలు ఉండవు. లాంటి వారి ధార్మిక ప్రేమలు కూడ ప్రశ్నార్థకముగానే నిలుస్తుంటాయి." ఎవరైతే గ్రుడ్డిగా నమ్ముతుంటారో, వారి ధార్మిక ప్రేమకూడ ప్రశ్నార్థకముగానే ఉంటుంది." అల్లాహ్ మరియు అతని ప్రవక్తను దూషించువారితో వారు తిరుగుతుంటారు. అందుకు కారణం అలాంటి వ్యక్తికి తగిన ఆధ్యాత్మిక కన్నులు లేకపోవడమే. వారిలో ధార్మిక పౌరుషం లేకపోవడమే. లేనిచో ప్రేమాభిమానాలు ఉన్నవ్యక్తి తన నాయకుడికి వ్యతిరేకముగా ఇలాంటివి ఇష్టపడునా?. " ఒకవేళ అభిమానం ఉన్నచో అభిమానులు తమ నాయకుడికి వ్యతిరేకముగా ఎలాంటి వాటిని ఇష్టపడరు. " మొత్తానికి ఒకవేళ మీరు తీసుకోవడానికి సిద్ధముగా ఉన్నచో నేను ఇవ్వడానికి కూడ సిద్ధముగా ఉన్నాను అని అల్లాహ్ తాలా నేర్పుచున్నాడు. కావున ఈ దుఆ చేయడమే ఆ మార్గదర్శకంను తీసుకోవడానికి ఏర్పాట్లు అని అర్థం." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 20, ఎడిషన్ 1984).

కావున నేటి రమజాన్ మాసంలో ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ దుఆను అధికముగా యాచించవలెను. అల్లాహ్ తాలా మనలను సన్మార్గములో నడిపించు గాకా!. మన హృదయాలను కూడ పవిత్రం చేయుగాకా!, నిజమైన ఆరాధకులను చేయుగాకా!, అల్లాహ్ తాలా దాసుల హక్కులను చెల్లించువారలను చేయుగాకా!, అంతేగాని నేటి రోజులలో తీవ్రవాదులు చేస్తున్నట్లు దౌర్జన్యం చేయువారలము కాకూడదు. వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్తల పేరున దౌర్జన్యాలు చేస్తున్నారు. అల్లాహ్ తాలా ఇలాంటి దుష్టుల చేతి నుండి కూడ ప్రతిఒక్కరిని కాపాడుగాకా!.

దేవుడు మమ్ములను క్షమించలేనంతగా మేము పాపాత్ములము అయ్యామని కొందరు వాపోతుంటారు. మరికొందరు ఏ స్థాయిలో పాపాలు చేసిన వారు క్షమించబడుతారు అని ప్రశ్నిస్తుంటారు. మరి కొందరు బహుశా మనం క్షమించబడము అని భావించుకోని వారు ఇంకా ఎక్కువ పాపాలకు పాల్పడుతుంటారు. వాస్తవానికి చూసుకున్నచో షైతాన్ వారి మనస్సులో ఇలాంటి దురాలోచనలను కల్పిస్తుంటుంది. దేవుని నుండి దూరం చేయడం కోసం షైతాన్ ఇలాంటి ప్రయత్నాలు చేస్తుంటుంది. అలాంటి వారు చివరికి షైతాన్ చేతిలో కీలుబొమ్మలుగా మారిపోతుంటారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను ఇలాంటి షైతాన్ ఎత్తుగడల నుండి కాపాడు విధానాలను, మార్గాలను కూడ తెలియజేశారు. వారు (అ) ఇలా తెలిపారు:

" పాపములు చేయువారు తమ అసంఖ్యాక పాపములను చూసి దుఆ చేయడను వీడకూడదు." చాలా పాపాలు జరిగాయని దుఆలు చేయడం వదల కూడదు. మరల ఇలా తెలిపారు: దుఆ ఔషదం. దుఆల వలన చివరికి పాపాలు ఎంత చెడ్డవిగా కనిపించునో వారు కూడ గ్రహించుదురు. " పాపముల నుండి కాపాడబడు ఔషదం దుఆయే. నిరంతరం స్థిరత్వముతో దుఆలు చేసినచో పాపాలు కూడ చెడుగా కనిపిస్తాయి, షైతాన్ కూడ పారిపోతుంది. " పాపాల కూపంలో చిక్కుకపోయి దుఆల ఆమోదం పట్ల నిరాశ చెందుతారో, ప్రాయశ్చిత్తం వైపు అడుగులు వేయరో చివరికి వారు ప్రవక్తలను మరియు వారి మహిమలను వ్యతిరేకించు వారగుదురు. " (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 4-5, ఎడిషన్ 1984).

మరల వారు ధర్మము నుండి దూరమైపోతారు. అలాంటి ధర్మాచారముల నుండి దూరమైపోతారు. ఆ తరువాత ప్రవక్తలను విశ్వసించడం వదిలివేస్తారు. ధర్మము నుండి దూరముగా వెళ్ళుతూ వెళ్ళుతూ నాస్తికులుగా మారుతారు. ఇలాంటి వారికి అనగా పాపాలలో మునిగిపోయిన వారికి కూడ ఇస్లాం ఒక ఆశను చూపుతుంది. ఇందుకోసమే, పాపాల నుండి ఏ విధముగా ప్రాయాశ్చిత్తం చేసుకోవాలి, అందుకు తగిన పరిసరాలను ఎలా సమకూర్చుకోవాలి తెలియజేయుటకే అల్లాహ్ తాలా ప్రతి సంవత్సరం రమజాన్ మాసంను తీసుకవస్తున్నాడు. కావున ఈ మాసం నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందవలెను. ఉజీబు కుల్ల దుఆఇక అనే ఒక దైవవాణిని గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. " నాతో నా కరుణామయుడైన అల్లాహ్ ఎంతో స్పష్టముగా ఇలా వాగ్దానం చేశాడు. ఉజీబు కుల్లదుఆఇక. కాని ఇందులో కుల్ల అనగా వేటినైతో ఆలకించనచో నష్టము చేకూరునో ఆ దుఆలు అని అర్థమని నేను అర్థము చేసుకున్నాను." ప్రతి దుఆ అనగా చేసిన ప్రతి దుఆ ఆమోదించబడుతుందని అర్థం కాదు. కుల్ల యొక్క అర్థమేమనగా ఏ దుఆలనైతే ఆమోదించనిచో నష్టము వాటిల్లునో ఆ దుఆలు అని అర్థం. " కాని ఒకవేళ అల్లాహ్ తాలా క్రమశిక్షణ, సంస్కరణ కోరుచున్నచో దుఆలను తిరస్కరించడం కూడ ఆమోదితమే అనబడుతుంది. కొన్ని సందర్భాలలో మానవుని ఏదో ఒక దుఆ రద్దుచేయబడుతుంది. ఎందుకనగా ఆయా దుఆలను రద్దు చేయడంలోనే వారి శ్రేయస్సు మరియు వారి బాగోగులు ఉంటాయి.

మానవుడు అజ్ఞాని, దూరదృష్టి లేనివాడు, కేవలం బాహ్యాము చూసి ప్రేరేపితుడవుతాడు కావున అందుకే అతడు ఏదేని దుఆ చేసినప్పుడు బాహ్యముగా అది అతనికి లాభమును చేకూర్చునట్లే కనిపించినప్పటికి ఫలితము రీత్య సరిగా లేకున్నచో అల్లాహ్ దానిని రద్దు చేయును. అప్పుడు నా దుఆ ఆమోదించబడలేదని దేవునిపై దురభిప్రాయమును ఏర్పర్చుకోకూడదు. అతడు ప్రతి ఒక్కరి దుఆను ఆలకిస్తాడు. ఉద్ఊని అస్తజిబ్లకుం (అల్ మోమిన్: 61)లో ఇలా తెల్పుచున్నాడు ఆంతర్యము మరియు గోప్యతల సారాంశమేమనగా దుఆఆ యాచించు వారి శ్రేయస్సు మరియు బాగోగులు దుఆను రద్దు చేయడంలోనే గలదు." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 106) అనగా దుఆ చేయువారి శ్రేయస్సు మరియు బాగోగులు అతని దుఆను రద్దు చేయడంలోనే గలదు.

మరల ఈ విషయాన్ని విపులీకరిస్తూ వారు (అ) ఇలా తెలుపడం జరిగింది. " దుఆ యొక్క వాస్తవికత ఏమిటనగా, అల్లాహ్ తాలా దుఆలను స్వీకరించడంలో మన అంచనాలు, కోరికలకు అనుగుణముగా ఉండదు. తల్లులకు పిల్లలపై ఎంతటి ప్రేమ ఉంటుందో చూడండి. పైగా వారి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదని కోరుకుంటారు. కాని పిల్లవాడు అర్థం పర్థం లేకుండా ఒక పదునైన కత్తినిగాని లేదా నిప్పురవ్వలను కాని అడిగినచో ఆ తల్లిస్వచ్ఛమైన ప్రేమానురాగాలు మరియు మనస్సు నిండా అభిమానంను నింపుకొని యుండి తన పిల్లవాడు పదునైన కత్తిని తీసుకొని చేతిని కోసుకోవడం లేదా నిప్పురవ్వలను తీసుకొని చేతులను కాల్చుకోవడంను ఇష్టపడుతుందా?. అలా ఎన్నడు ఇష్టపడదు. ఈ విధానం ద్వారనే దుఆ యొక్క విధానంను మనం అర్థం చేసుకోవచ్చును. " మరల ఇలా తెలిపారు: "స్వయంగా ఈ విషయంలో నేను అనుభవాన్ని కల్గియున్నాను. దుఆలో ఏదేని భాగం నష్టాన్ని కల్గించునది ఉన్నచో ఆ దుఆ ఎన్నడు స్వీకరించబడదు. " నా దుఆలన్నియు స్వీకరించబడ్డాయని నేను చెప్పడం లేదు. అల్లాహ్ తాలాకే బాగుగా తెలుసును. అతనికే రహస్యముల పరిజ్ఞానం గలదు. దుఆలో ఏదేని భాగం నష్టాన్ని చేకూర్చునది ఉన్నచో, ఇబ్బందికి గురి చేయునది ఉన్నచో, నా ఆ దుఆ ఆమోదించబడదు. మరల ఇలా తెలిపారు: ఈ విషయం మనకు చాలా స్పష్టముగా అర్థమవుతుంది. అదేమనగా మన జ్ఞానం పూర్తిగా సరైనది కాదు, ఖచ్చితమైనది అంతకన్నకాదు. అనేక పనులను మనం చాలా సంతోషంతో శుభములను కల్గించుననే ఉద్దేశంతో ప్రారంభిస్తుంటాము. అంతేగాకా వాటి ఫలితాలు కూడ చాలా శుభప్రదముగా వెలువడుతాయని కూడ భావిస్తుంటాము. కాని ప్రతిఫలము రీత్య అవి ఒక బాధను, చింతనను తమ వెంట తీసుకవస్తాయి. "

ఇందుకు అనేక ఉదాహరణలను మనం నేడు చూస్తూనే ఉన్నాము. ప్రతిరోజు వస్తున్న లేఖలలో నేను చూస్తున్నాను. ప్రజలు లేఖలు వ్రాస్తుంటారు. దుఆలు చేస్తూ ఒక పనిని ప్రారంభించుటకు ప్రయత్నిస్తుంటారు, కాని ఫలితాన్ని చూసినచో భిన్నముగా వెలువడుతుంటాయి. అప్పుడు వారు అల్లాహ్ తాలాపై ఫిర్యాదు చేస్తుంటారు. వారు మేము చాలా దుఆలు చేశాము, దాన ధర్మాలు చేసిన తరువాతయే ఈ పనిని ప్రారంభించాము. అయినా కూడ దాని ఫలితాలు మంచిగా వెలువడలేదు, మా దుఆలు స్వీకరించబడలేదని భావిస్తుంటారు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మొదటి విషయం ఏమిటనగా, దుఆను దాని చివరి స్థాయి వరకు చేర్చవలసి ఉంటుంది, కావున ఆ స్థాయికి తగినట్లుగా దుఆలు చేశామా?. అల్లాహ్ తాలాతో పెంచుకోవలసిన అనుబంధమును మనం పెంచుకున్నామా?. ఒకవేళ అలా అనుబంధమును పెంచుకోలేనిచో మన ప్రయత్నాలన్ని కూడికలు తీసివేతలను పోలి ఉండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఒకవేళ దుఆను దాని అంతిమ స్థాయి వరకు చేర్చినకూడ అల్లాహ్ తాలా ఆ పనిని ఖండించినచో లేదా దాని ఫలితాలు సరిగా వెలువడనిచో ఇందులో దేవుని ఆంతర్యమేదో దాగియున్నది. అందులోనే మానవుని శ్రేయస్సు గలదు. ఒకవేళ తప్పిదము వలన మానవుడు బలవంతం చేసినచో అలాంటప్పుడు మానవుడు దేవునిపై ఫిర్యాదు చేయుటకు బదులుగా అస్తాఘ్ఫార్‌లు చేయాలి. నాతో పొరపాటు జరిగింది. నా పక్షములో లేకున్నను నేను చాలా ఒత్తిడి చేశాను కావును క్షమించుము. కొందరు దుఆలు చేస్తుంటారు, అల్లాహ్ తాలా వాటిని ఆమోదిస్తాడు. ఇలాంటి వారు కూడ ఉన్నారు. ఒకవేళ రద్దు చేయబడిన కూడ ఆమోదించుటకు సిద్ధముగా ఉండాలి. కొన్ని సంబంధాలలో ఇలాగే జరుగుతుంటాయి. అల్లాహ్ తాలా వారి దుఆలను ఆలకించి వారు కోరుకున్న చోట వివాహంను జరిపిస్తుంటాడు. కాని కొంత కాలం తరువాత వారు విడాకులు తీసుకొని వేరుగా జీవనం సాగిస్తుంటారు. ఇలాంటి దుఆలు చేయకూడదు. కొన్ని సందర్భాలలో అల్లాహ్ తాలా మానవునికి గుణపాఠం నేర్పించుటకు కూడ ఇలా వారి కొన్ని దుఆలను ఆమోదిస్తుంటాడు. వాస్తవానికి వారి పక్షములో అవి ప్రయోజనాన్ని చేకుర్చునవి కావు. కాని ఫలితాలు వెలువడగానే వారు వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకొని పాశ్చాత్తాపం చెందుతుంటారు.

మొత్తానికి వారు (అ)ఇలా తెలిపారు. " మొత్తానికి మానవ కోరికలు అన్నింటిపై ఆధిక్యతను ప్రదర్శించలేవు. అవన్నియు సరైనవని భావించలేము. వాస్తవానికి మానవుడు మతిమరుపు మరియు మర్చిపోవు లక్షణాల కలయికతో సృష్టించబడ్డాడు." మానవునితో తప్పిదాలు జరుగుతుంటాయి. " తప్పకుండా జరుగుతాయి. జరగాలి కూడ. కొన్ని కోరికలు నష్టాన్ని కల్గిస్తుంటాయి. ఒకవేళ అల్లాహ్ తాలా ఆయా కోరికలను ఆమోదించినచో ఆ ఆమోదం దేవుని దయా గుణంకు పూర్తి భిన్నముగా ఉంటుంది. " కొన్ని కోరికలు నష్టాన్ని కల్గిస్తుంటాయి. ఒకవేళ దుఆ చేయు వ్యక్తి అల్లాహ్ తాలా యొక్క సరైన దాసుడైనచో అల్లాహ్ తాలా ఆయా దుఆలను అతని కొరకు ఆమోదించడు. ఎందుకనగా అలా ఆమోదించడం దేవుని దయాగుణంనకు పూర్తి భిన్నముగా ఉంటుంది. తన ప్రియనేస్తాలకు ఎవరు కూడ ఇలా నష్టాన్ని కల్గించరు. మరల ఇలా తెలిపారు: "ఇదొక నిజమైన సత్యమైన విషయమేమనగా, అల్లాహ్ తాలా తన దాసుల దుఆలను ఆలకిస్తుంటాడు, వాటిని వారి కొరకు ఆమోదిస్తుంటాడు. కాన్ని అన్ని రకాల కోరికలను ఆమోదించడు." ప్రతి ఒక్కరి కోసం కాదు. " ఎందుకనగా మనోవాంచలు ఉద్వేగానికి గురైనప్పుడు మానవుడు ఫలితాన్ని, తదుపరి ఏర్పడు పరిస్థితులను అర్థం చేసుకోలేడు. కేవలం దుఆలు చేస్తుంటాడు. " వాటి వలన ఎలాంటి ఫలితాలు వెలువడుతాయి అనే ఆలోచనయే ఉండదు. "కాని అల్లాహ్ తాలా సర్వజ్ఞుడు, వాస్తవాన్ని తెలుసుకోగలవాడు, అందుకే ఆ దుఆలను ఆమోదించడం వలన దుఆ చేయు వ్యక్తికి లభించు మంచి చెడులను దృష్టియందుంచుకోని అల్లాహ్ తాలా అతని దుఆలను కొన్ని సార్లు రద్దు చేస్తుంటాడు. అలా దుఆను రద్దు చేయడమే అతని పక్షంలో దుఆ ఆమోదించబడడం అనబడుతుంది." తన ప్రియ నేస్తాల కోసం అల్లాహ్ తాలా ఈ విధానాన్నే అనుసరిస్తుంటాడు. " మొత్తానికి మానవుడు అన్ని రకాల దుర్ఘటనల నుండి, బాధల నుండి సురక్షితముగా ఉండునట్టి దుఆలను మాత్రమే అల్లాహ్ తాలా స్వీకరిస్తాడు. కాని నష్టాన్ని బాధలను కల్గించునట్టి దుఆలను తిరస్కరిస్తుంటాడు." మరల ఇలా తెలిపారు: " నాపై పదే పదే ఈ దైవవాణి అవతరించినది." ముందుగా తెల్పినట్లుగా " ఉజీబు కుల్ల దుఆఇక ఇతర పదాలలో ఈ విధముగా చెప్పుకోవచ్చును. మానవ స్వాభావానికి లాభమును, ప్రయోజనమును చేకూర్చు ప్రతి దుఆ ఆమోదించబడును. " వారు (అ) ఆ దైవవాణికి ఈ విధమైన వివరణ ఇచ్చారు. అనగా లాభమును చేకూర్చు దుఆయే ఆమోదించబడును. మరల ఇలా తెలిపారు: " నా మనస్సులో ఈ ఆలోచన రాగానే మనస్సు ఆనందంతో నిండిపోతుంది. ఈ దైవవాణి నాపై మొదటి సారిగా అవతరించి సుమారు 25 నుండి 30 సంవత్సరాలు గడుస్తున్నాయి. అల్లాహ్ తాలా నా దుఆలను నాగురించి లేదా నా మిత్రులను గూర్చి చేయునట్టి వాటిని తప్పకకుండా ఆమోదిస్తాడు తెలుసుకొన్నప్పుడు నాకు చాలా సంతోషం కల్గింది. కావున ఈ విషయంలో లోభినతం చూపించకూడదని నేను భావించాను. ఎందుకనగా ఇదొక దైవానుగ్రహం. పైగా అల్లాహ్ తాలా నిష్టాపరులను గూర్చి ఈవిధముగా తెల్పినాడు. వమిమ్మా రజఖ్‌నాహుం యునిఫిఖూన్ (బఖ్రాహ్: 4) అందుకే నేను నా మిత్రుల కోసం వారు గుర్తు చేసిన చేయకపోయినా లేదా ఏదేని సమస్యను తెల్పిన తెల్పకున్నను" ఏదేని సమస్యను తెల్పినను తెల్పకున్నను " వారందరి ధార్మిక మరియు ప్రాపంచిక ప్రయోజనాల కోసం తప్పకుండా దుఆ చేయాలని నిశ్చయించుకున్నాను."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 106–108, ఎడిషన్ 1984).

దుఆల ఆమోదంను గూర్చిన నిబంధనలను గూర్చి వివరిస్తూ వారు (అ) ఇలా తెల్పినారు: " దుఆలు ఆమోదింపబడుటకు కూడ కొన్ని నిబంధనలు ఉంటాయనే విషయాన్ని కూడ మనస్ఫూర్తిగా అంగీకరించాలి. వాటిలో కొన్ని దుఆలు చేయువారి కొరకు గలవు. మరికొన్ని దుఆలు చేయించువారి కొరకు గలవు. దుఆలు చేయించేవారు తప్పకుండా దైవభీతిని, దైవాక్రోశంను దృష్టియందుంచుకోవాలి. " ఇది చాలా ముఖ్యమైన విషయం. దుఆలు చేయండని కోరుకొను వారు ఎల్లప్పుడు దైవభీతిని కల్గియుంటూ దైవాక్రోశమును దృష్టియందుంచుకోవాలి. "పైగా ఎవరి అవసరం లేని ఆ ఉనికి పట్ల ఎల్లప్పుడు భయపడుతూ ఉండాలి. " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అల్లాహ్‌కు ఎవరి అవసరం లేదు. అందుకే ప్రతి ఒక్కరి మనస్సులో దైవభీతి ఉండాలి. " సంధికూర్చుకొంటూ, దైవంను స్మరించుకుంటూ ఉండడంను తమ దినచర్యగా మలుచుకోవాలి. " ఇది కూడ చాలా ముఖ్యం. సంధి కుదుర్చుకోవడంలో ముందుండాలి. దైవాన్ని స్మరించుకుంటూ ఉండాలి. " ధార్మికత, నిష్టాపరతతో అల్లాహ్‌ను సంతోషపెట్టవలెను. అలాంటి పరిస్థితులలోనే దుఆలు ఆమోదించబడుటకు మార్గములు తెరుచుకుంటాయి. " ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడే

, ఈ నిబంధనలన్ని పూర్తిగావించబడినప్పుడే అల్లాహ్ తాలా దుఆల ఆమోదింపునకు మార్గములను తెరుచును. "ఒకవేళ దేవునికి కోపాన్ని తెప్పించినచో అతనితో తెగతెంపులు చేసుకొని అతనితో పోరాడుటకు సిద్ధముగా ఉంటాడు." అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోనిచో, దేవుని హక్కులను, దేవుని దాసుల హక్కులను చెల్లించనిచో మరల ఇలా తెలిపారు: " అతని దుష్టత్వములు, తప్పిదాలు అతని దుఆలు ఆమోదించు మార్గములో ఒక ఎత్తైన కొండగా అడ్డుగా నిలుస్తాయి." గోడగా నిలుస్తాయి. అడ్డు తగులుతాయి. పర్వతాల వలే నిలుస్తాయి. " అలాంటి వారి కొరకు దుఆల ఆమోదిత ద్వారముల మూయబడుతాయి." అతని కొరకు దుఆలు ఆమోదించబడు తలుపులు మూయబడును. ఫలితముగా అతని దుఆలు అతని పక్షంలో ఆమోదించబడవు, అదే విధముగా ఎవరితోనైతే అతడు దుఆలు చేయించుకొనునో వారి దుఆలు కూడ అతని పక్షంలో ఆమోదించబడవు. మరల ఇలా తెలిపారు: "కావున మన మిత్రులు చేయవలసిన విషయమేమనగా వారు మా దుఆలు వృధా కాకుండా కాపాడాలి. వారి అమాయకత్వం వలన సంభవించు తప్పిదాలు ఆయా దుఆల మార్గంలో ఆటంకముగా నిలబడకూడ చూసుకోవాలి. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 108, ఎడిషన్ 1984).

ఒకవేళ నడవడిక సరిగా లేకున్నచో నా దుఆలు కూడ మీ పక్షంలో ఆమోదించ బడవు. పైగా మీ నడవడిక ఆయా దుఆల ఆమోదింపు విషయంలో ఆటంకముగా నిలుస్తుంది.

మరల దుఆ ఆమోదింపబడుటకు కావలసిన విషయమేమనగా మానవుడు సిద్ధాంత పరంగా కూడ పటిష్టముగా ఉండాలి. ఇదికూడ ప్రాథమిక నిబంధనయే. పైగా సత్కార్యములు చేయువాడు కావలెయును. సత్కార్యములను గూర్చి ఇంతకు ముందు కూడ ప్రస్తావించడం జరిగింది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: నా ఆదేశాలను శిరసా వహించాలి. నా ఆదేశాలను పాటించాలి. అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుకూలముగా సమాధానం ఇవ్వాలి. వాటికి అనుగుణముగా నడుచు కోవాలి. ఇదే ఒక ప్రాథమిక నిబంధన. దుఆలు ఆమోదింపబడుటకు ఇది చాలా ముఖ్యం. ఈ విషయాన్నే తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. " ఇది సత్యం. ఎవరైతే ఆచరణాత్మకముగా వ్యవహరించరో వారు దుఆలు కూడ చేయరు. పైగా వారు దేవున్ని పరీక్షించాలని చూస్తుంటారు. అందుకే దుఆ చేయడానికి ముందు తమ శక్తి సామర్థ్యములన్నింటిని తప్పకుండా ఖర్చుచేయాలి. ఈ అర్థమే ఈ దుఆ కొరకు గలదు. ముందుగా మానవుడు తన సిద్ధాంతము మరియు ఆచరణలపై దృష్టి సారించాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయమేమనగా, సంస్కరణ సాధనాల రూపంలో జరుగుతుంది." సంస్కరణ కోసం కావలసిన సామాగ్రిని ప్రోగు చేసుకోవాలి. తమ స్థితిగతులను చక్కదిద్దుకోవాలి. చక్కదిద్దుకోవడం కోసం ప్రయత్నించాలి. అప్పుడే సంస్కరణ సాధ్యమవుతుంది. మరల ఇలా తెలిపారు: " అతడు సంస్కరించబడుటకు కావలసిన ఏదో ఒక కారకంను ఏదో విధముగా ఏర్పాటు చేస్తాడు." ఒకవేళ స్వచ్ఛమైన మనస్సుతో దుఆ చేసినచో అల్లాహ్ తాలా సంస్కరించబడుటకు కావలసిన కారకాలను ఏర్పాటు చేస్తాడు. "దుఆలు చేస్తున్నప్పుడు సాధనాల అవసరం ఏందుకు ఉంటుందని వదించేవారు ఇక్కడ శ్రద్ధగా వినండి. అది వారి అజ్ఞాన ఆలోచన. ఎందుకనగా దుఆ స్వయముగా ఒక గోప్యమైన కారకం." చేయబడునట్టి దుఆ కూడ ఒక కారకం అవుతుంది. కదా!. "అది ఇతర కారకాలను సృష్టిస్తుంది. అందుకే ఇయ్యాక నాఅబుదూ యొక్క మొదటి అడుగు ఇయ్యాక నస్తయీన్ (ఫాతిఆ:5) అనబడుతుంది. ఈ దుఆతోకూడిన వాక్యం ఈ విషయాన్నే వివరిస్తుంది. " అనగా మేము నిన్నే ఆరాధిస్తాము, మా పని పూర్తి గావడం కోసం నీ నుండే సహాయాన్ని అర్థిస్తాము. ఈ విషయాన్నే స్పష్టముగా తెలియజేస్తుంది. " మొత్తానికి దేవుని సాంప్రదాయమును మనం సాధారణముగానే చూస్తుంటాము. అతడే కారకాలను ఏర్పాటు చేస్తుంటాడు. "మానవుని కొరకు కారకాలను ఏర్పాటు చేస్తుంటాడు. " చూడండి దాహంను తీర్చుకోవడానికి మంచినీటిని, ఆకలిని తీర్చుకోవడానికి ఆహారాన్ని ఏర్పాటు చేస్తాడు. అది కూడ సాధనాల ద్వారనే." అలా గాకుండా కేవలం చిటికలోనే తీర్చడు. లేదా ఒక్కసారిగా ఆకాశం నుండి మంచినీళ్ళురావు. లేదా ఒక్కసారిగా ఆకాశం నుండి ఆహారం రాదు. కారకాలు ఏర్పాటు చేస్తాడు. మాధ్యమాలను ఏర్పాటు చేస్తుంటాడు. వాటి ద్వారానే మంచినీరు కూడ చేరుతుంది, ఆహారం కూడ దొరుకుతుంది. " కావున ఈ సాధనాల పరంపర నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. సాధనాల సృష్టి కూడ తప్పనిసరియే. ఎందునగా దేవునికి రెండే పేర్లు గలవు. కానల్లాహు అజీజన్ హకీమా (నిసా: 159) అజీజ్ అనగా అన్ని రకాల పనులు చేసి పెట్టడం. హకీం అనగా ప్రతి పనిని ఒక విజ్ఞతతో సమయం సందర్భంను అనుసరించి అందుకు అనుగుణముగా చేసి చూపడం. చూడండి పశుపక్షాదులు, జంతువులలో రకరకాల ప్రత్యేకలు గలవు. చల్లటి పదార్థాలనే చూడండి, వాటిని కొంత మోతాదులో తీసుకోగానే విసర్జనం వస్తుంది..... అల్లాహ్ తాలా తలచుకున్నచో ఎలాంటి పదార్థం లేకుండానే విసర్జన వస్తుంది, దాహం కూడ నీటి అవసరం లేకుండానే దానికి అదే తీరిపోవునట్లు చేయును. " అల్లాహ్ తాలా తలచినచో మలబద్ధకం దానికదే దూరమవుతుంది. మంచినీరు లేకుండానే దాహంను తీర్చగలడు. " కాని అద్భుత శక్తులను పరిచయం చేయడం కూడ తప్పని సరియే. " అల్లాహ్ తాలా సృష్టించినటు వంటి వస్తువులను అద్భుతాలను కలిగి ఉన్నాయి. కావున వాటిని కూడ తెలియపర్చడం తప్పనిసరి. " ఎందుకనగా ఏ స్థాయిలో అద్భుతాల పట్ల అవగాహన విస్తారముగా ఉంటుందో అదే స్థాయిలో మానవుడు అల్లాహ్ తాలా విశిష్టతలను కూడ తెలుసుకోని, అల్లాహ్ సామిప్యంను పొందుటకు అర్హత సాధించును. వైద్యం మరియు తత్వం ద్వారా వేలది ప్రత్యేకతలను తెలసుకోగలడు. " (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 124-125, ఎడిషన్ 1984).

ఒకవేళ మానవుని ఆధ్యాత్మిక దృష్టి చూడడం ప్రారంభించినచో సృష్టించబడిన ఈ వస్తువులన్నింటిని ఒక ఆస్తిక శాస్త్రవేత్త, అల్లాహ్ తాలాను విశ్వసించునట్టి ఒక శాస్త్రవేత్త అతడు కనుగొన్న ప్రతి వస్తువును లేదా ప్రతి నూతన అవిష్కరణలను చూసిచ పరిశీలించి వాటి నుండి అల్లాహ్ తాలా ఉనికికి ఒక నిదర్శనంను పొందేవాడు, ఫలితముగా అతని విశ్వాసం కూడ పటిష్టమయ్యేది. కాని నాస్తికులు ఈ సృష్టిని కేవలం ఒక యాదృశ్చికముగా భావిస్తుంటారు. కాని మరల ఇలా తెలిపారు. ప్రతి ఒక్క వస్తువు ఒక లక్ష్యము కొరకు సృష్టించబడిందని మానవుడు తెలుసుకోవడం కోసమే ఈ సృష్టి అద్భుతాలను అల్లాహ్ తాలా ఎందుకు బహిర్గతపర్చుతున్నాడు.

మరల వారు ఇలా తెలిపారు: " వారు ధార్మిక మార్గములను అనుసరించ వలెను. ఎందుకనగా ధార్మికతను ధర్మశాస్త్రము యొక్క సారంశముగా చెప్పుకోవచ్చును. ఒకవేళ ధర్మశాస్త్రమును సంక్షిప్తముగా తెలియజేయాలని చూసినచో ధర్మశాస్త్ర సారంశము ధార్మికతయే అవుతుంది. ధార్మికత యొక్క స్థాయిలు, దశలు చాలా ఉన్నాయి. కాని ఒకవేళ యాచించువారు సత్యతతో మొదటి దశను, స్థాయిని స్థిరత్వముతో, స్వచ్ఛతతో పూర్తి చేసినచో అతడు ఆ స్వచ్ఛత, సత్యత వలన ఉన్నత స్థాయిలను చేరుకుంటాడు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన్ (మాఇదాహ్: 28) ఒక విధముగా చూసినచో అల్లాహ్ తాలా ధర్మనిష్టాపరుల దుఆలను ఆమోదిస్తాడు. " ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన్ " మొత్తానికి ఇది ఒక వాగ్దానం. దేవుని వాగ్దానంలో ఎలాంటి మొహమాటం ఉండదు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఇన్నల్లాహా లా యుఖ్లిఫుల్ మీఆద్. (రాద్:32)" అల్లాహ్ తాలా వాగ్దానం భంగం ఎన్నడు చేయడు. ఇన్నల్లాహా లా యుఖ్లిఫు మీఆద్. " కావున ఏ స్థితిలోనైతే ధార్మికత దుఆల ఆమోదం కొరకు ఒక నిరాకరించలేని నిబంధనో" అనగా వేరుచేయలేనటు వంటి నిబంధన, వదలి వేయలేము, రద్దు చేయలేము. " ఒక వ్యక్తి అజ్ఞానంలో ఉంటూ, సన్మార్గమును అనుసరించకుండా ఒకవేళ దుఆలను ఆమోదింపజేసుకోవాలని ప్రయత్నించినచో అలాంటి వారిని మూర్ఖుడు, తెలివి తక్కువవాడు అని అనబడరా?. కావున మన జమాఅత్ సభ్యులు సాధ్యమైనంత వరకు ధార్మికతతో కూడిన మార్గములను అనుసరించవలెను. తద్వారా దుఆల ఆమోద భాగ్యమును పొందగలరు, ఋగ్మతలను అనుభవించగలరు, చివరికి అది విశ్వాస పటిష్టతకు కారణమగును." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 108-109, ఎడిషన్ 1984).

అల్లాహ్ తలా ఇలా తెల్పుచున్నాడు. నన్ను విశ్వసించుము. ఫలితముగా మీ విశ్వాసం కూడ పటిష్టమగును.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దయాగుణపు రకాలను వివరిస్తూ ఇలా తెలిపారు: గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దయాగుణం రెండు రకాలుగా ఉంటుంది. అవి ఒకటి రహ్మానియత్ మరొకటి రహీమియ్యత్ అనే పేర్లతో పిలువబడుతాయి. రహ్మానియత్ అనగా మన ఉనికి మరియు స్వభావం కంటే ముందే వెలుగులోకి వచ్చినది. ఉదా॥ అల్లాహ్ తాలా ముందుగా తన విజ్ఞానంతో ఆలోచించాడు. ఆపై ఇలాంటి భూమిని, ఆకాశంను, భూమాక్యాశములకు సబంధించిన వస్తువులను సృష్టించాడు. అవన్నియు మన అవసరాలను తీర్చునవి. మనకు ఉపయోగపడేవి. ఆ సృష్టి మొత్తంతో సహజముగా మానవుడు ప్రయోజనం పొందుతుంటాడు. మేకలు, గొర్రెలు వంటివి స్వయముగా మానవునికి ప్రయోజన కరమైన జంతువులు. అవి స్వయముగా ఎలాంటి ప్రయోజనంను పొందగలవు?. " ఇవన్నియు మానవుని ప్రయోజనాల కోసం సృష్టించబడ్డాయి. అలాంటప్పుడు

అవి ఏ విధముగా ప్రయోజనంను పొందగలవు. " మానవుడు ఆరోగ్యరీత్య ఎలాంటి రుచికరమైన, ఉన్నతమైన ఆహారాన్ని తీసుకుంటాడో చూడండి. శ్రేష్టమైన మాంసం మానవునికొరకు, ముక్కలు, ఎముకలు కుక్కల కొరకు, ఆరోగ్యరీత్య మానవుడు పొందునట్టి అభిరుచులు, ఋగ్మతలలో జంతువులు కూడ పాల్గొంటాయి. కాని మానవునికి అవి శ్రేష్టమైన రీతిలో గలవు, ఆధ్యాత్మిక అభిరుచులలో జంతువులు పాల్గొనలేవు. " ఆధ్యాత్మిక అభిరుచులు కేవలం మానవుని కోసమే. జంతువులు అందులో పాలుపంచుకోలేవు. " మొత్తానికి ఇవి రెండు రకాలు దయలు. ఒకటి మన సృష్టికంటే పూర్వమే సమయానికి ముందు వచ్చినవి. " అనగా ముందే సిద్ధము చేసి ఉంచబడినవి. " సాధానాలను మొ॥ వాటిని తయారు చేశాడు. అవి మన సేవలో నిమగ్నమై ఉన్నాయి. పైగా అవి మన ఉనికి మరియు ఆకాంక్ష మరియు దుఆల కంటే పూర్వం నుండే ఉన్నవి." మనం సృష్టించబడడానికి ముందు నుండే అవి ఉన్నాయి. మనం యాచించడానికి ముందు నుండే ఉన్నాయి. " అవన్నియు రహ్మానియత్ లక్షణంతో సృష్టించబడ్డాయి." ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క రహ్మానియత్ కారణంగా సృష్టించబడ్డాయి.

" రెండవ దయ రహీమియత్. అనగా మనం దుఆ చేసినప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహిస్తాడు. పరిశీలన దృష్టితో చూచుకున్నచో సృష్టిధర్మము ఎల్లప్పుడు దుఆలతో అనుబంధమై ఉంటుంది. కొందరు ప్రజలు నేడు ఈ విధానాన్ని దురాచారముగా భావిస్తుంటారు. దేవునితో ఉన్నటు వంటి మన దుఆల అనుబంధ మును గూర్చి కూడ తెలియజేయాలని నేను అనుకుంటున్నాను. "

మరల తెలిపినారు: " ఒక బాలుడు" అనగా ఒక మానవుడికి దుఆతో ఉన్నటు వంటి అనుబంధాన్ని గూర్చి తెలుపడం జరుగుతుంది. " ఒక బాలుడు ఆకలితో అలమటిస్తూ పాలకోసం ఏడుస్తున్నప్పుడు తల్లి చాతిలోకి పాలు ఉత్తేజముగా వస్తుంటాయి. వాస్తవానికి ఆ బాలుడికి దుఆ అంటే ఏమిటో కూడ సరిగా తెలియదు. అయినా కూడ అతని అరుపులు పాలను ఎలా తీసుకవచ్చాయి?. ఈ విషయంలో ప్రతి ఒక్కరికి అనుభవం గలదు. కొన్ని సందర్భాలలో తల్లులు పాలు ఉన్నట్లు కూడ భావించరు. కాని పిల్లలు ఏడవడం మొదలు పెట్టగానే పాలు వస్తుంటాయి. అలాంటప్పుడు మన అరుపులు దేవుని సన్నిధికి వెళ్ళినప్పుడు అవి వేటిని వెంట తీసుకరాలేవా?. తప్పకుండా తీసుకవస్తాయి, అన్నింటిని తీసుకవస్తాయి. కాని అంధులు ధార్మిక వేత్తలుగా, తత్వజ్ఞానులు కూర్చున్నందున వారు ఆ మహత్యమును చూడలేక పోతున్నారు. పిల్లలకు తల్లితో ఉన్నటు వంటి అనుబంధమును, బంధుత్వమును మానవుడు దృష్టియందుంచుకొని ఒకవేళ దుఆ యొక్క తత్వమును అర్థం చేసుకొనుటకు ప్రయత్నించినచో ఎంతో సులువుగా, సునాయాసంగా అర్థమై పోతుంది. రెండవ రకమైన దయా బోధించునదేమనగా, ఒక దయా యాచించిన తరువాత వెలుగులోకి వస్తుంది. యాచించిన మేరకు అది లభ్యమవుతూనే ఉంటుంది. ఉద్ఊని అస్తజిబ్లకుం (అల్ మోమిన్: 61) ఇందులో ఎలాంటి పదాల గారడి లేదు. ఇది మానవుని అదృష్టానికి చెందిన ఒక భాగం."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 128-130, ఎడిషన్ 1984).

యాచించడం మనవుని ధర్మం, అనుగ్రహించడం అల్లాహ్ ధర్మం అనే ఆంశ ప్రాధాన్యతను తెల్పుచూ వారు (అ) ఇలా తెలిపారు: యాచించడం మానవుని ధర్మం, అనుగ్రహించడం అల్లాహ్ ధర్మం. దీనిని అర్థం చేసుకోలేనివారు, దీనిని అంగీకరించని వారు అసత్యులు. నేను ఉదాహరణగా పేర్కొన్న బాలుడి కథనం. " ఇంతకు ముందే వారు తెలిపారు. "అది దుఆ యొక్క తత్వాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తుంది. రహ్మానియత్ మరియు రహీమియ్యత్ రెండు కాదు. కావున ఎవరైతే ఒకదానిని వీడి రెండవ దానిని పట్టుకుంటారో వారికి అది దొరకలేదు. రహ్మానియత్ యొక్క ఉద్దేశమేమనగా, అది మనలో రహీమియ్యత్ నుండి ప్రయోజనంను పొందు నేర్పును పుట్టించాలి." దేవుని రహ్మానియ్యత్ అనగా, అతడు మనకు మార్గములను చూపించాడు. చెప్పాడు. వస్తువులను కూడ ఇచ్చాడు. అతని వస్తువులను మనం అడిగి తీసుకోవడానికి ధైర్యాన్ని సమకూర్చుతాడు. ఇందుకోసం రహ్మానియ్యత్ దుఆ చేయించడానికి, అల్లాహ్ తాలా యొక్క రహీమియ్యత్‌ను పొందడానకి మాధ్యముగా నిలుస్తుంది. మరల ఇలా తెలిపారు: "ఎవరైతే ఇలా చేయరో వారు అనుగ్రహాలను తిరస్కరించిన వారవుతారు. ఇయ్యాక నఅబుదు యొక్క అర్థమేమనగా, నీవు అనుగ్రహించినటు వంటి బాహ్యమైన సామాగ్రితో, సాధానాలతో మేము నిన్నే ఆరాధిస్తాము. " మేము ఆ బాహ్య సాధానల ద్వారనే నిన్ను ఆరాధిస్తాము. " చూడండి ఈ నాలుకను". నాలుకను ఉదాహరణగా పేర్కొనడం జరుగుతుంది. "అది సుతిమెత్తని ధనంతో, లాలాజలంతో తయారుచేయబడింది." అనగా అది నరాలు మరియు చిన్న చిన్న నరాలు, లాలాజలం వంటివాటితో నాలుకను తయారు చేయడం జరిగింది. "ఒకవేళ అలా కాకున్నచో మనం మాట్లాడలేము." అలాంటి నాలుక ఎండిపోతుంది. ఒకవేళ నాలుక ఎండిపోయినచో, దాని నరాలకు తడి అందనిచో మానవుడు మాట్లాడలేడు. నాలుకకు ఎల్లప్పుడు తడి అందుతున్నది. అయినా కూడ మానవుడు కదలించలేడు. మరల ఇలా తెలిపారు: " మనోభావాలను దుఆల రూపంలో వ్యక్తపర్చుటకు అలాంటి నాలుకను అందించడం జరిగింది." మరల ఆలోచనలను వ్యక్తపర్చడం కోసం నాలుకను ఇవ్వడం జరిగింది. మనం దాని ద్వారా మాట్లాడగలము. " ఒకవేళ మనం దుఆలను యాచించడం కోసం నాలుకను ఉపయోగించనిచో అది మన దురదృష్టమే అనబడుతుంది. అనేక రకాలు జబ్బులు ఉన్నాయి. ఒకవేళ అవి నాలుకకు పట్టినచో ఒక్కసారిగా నాలుక ఎలాంటి పని చేయకుండా ఉండిపోతుంది. " బహుశా నా దృష్టిలో ఇక్కడ రహ్మానియ్యత్ అనే పదం ఉన్నది. మొత్తానికి అల్లాహ్ తాలా నాలుకను అనుగ్రహించాడు. ఇది కూడ అతని రహ్మానియ్యత్‌లోని భాగమే. ఆపై దానిని ఉపయోగించు విధానమును కూడ మనకు నేర్పించాడు. దానిని ఉపయోగించే విధానం, దానిని మనం ఉపయోగిస్తుంటాము, ఇది కూడ రహీమియ్యత్‌యే అనబడుతుంది. "అదే విధముగా చెవులను సృష్టించిన విధానంలో ఏదేని కొద్ది తేడా వచ్చిన కూడ మనకు ఏమికూడ వినిపించదు. అదే విధముగా మనస్సు పరిస్థితి. మనస్సులో చింతన ఆవేదనలతో కూడిన స్థితిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆలోచించే, అర్థం చేసుకునే శక్తిని ప్రసాదించాడు. ఒకవేళ అనారోగ్యమునకు గురైనచో అవన్నియు వృధా అయిపోతాయి. పిచ్చివారిని చూడండి. వారి శక్తులు ఏ విధముగా వృధా అయిపోయాయో అర్థమవుతుంది. కావున దేవుడు అనుగ్రహించిన శక్తులను మనం జాగ్రతగా చూసుకోవలసిన బాధ్యత మనకు లేదా?. అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించిన ఆ శక్తులను వృధాగా వదిలి వేసినచో నిస్సంకోచముగా మనం అనుగ్రహాలను తిరస్కరించిన వారమవుతాము. అందుకే గుర్తుంచుకొనుము. ఒకవేళ మీరు మీ శక్తులను, సామార్థ్యములను గాలి వదిలివేసి కేవలం దుఆలు చేస్తున్నచో అలాంటి దుఆలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. ఎందుకనగా మనం మనకు అనుగ్రహించిన వాటితో ముందుగా ఎలాంటి పని తీసుకోనిచో తరువాత వచ్చేవాటి ద్వారా మనం ఎన్నడు ప్రయోజనాన్ని పొందగలము, ఉపయోగించగలము."

ఈ ఉదాహరణలను ఇచ్చి ఎంతో స్పష్టముగా అల్లాహ్ తాలా అనుగ్రహాలను గౌరవించాలని, వాటిని ఉన్నతమైన కార్యముల కొరకు ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. వాటిని సరైన విధానంలో ఉపయోగించుకోవడం కోసం అల్లాహ్ తాలాను వేడుకొనుము. ఎప్పుడైతే ఇది సాధ్యమవుతుందో అప్పుడే ఒక దాసుడు నిజమైన భక్తుడి హక్కులను చెల్లించగలడు. అతడికి ఇవ్వబడిన అనుగ్రహాలకు కృతజ్ఞతలు చెల్లించగలడు. ఆ తరువాత ఈ కృతజ్ఞతలు మరల దేవుని అనుగ్రహాలను ఆకర్షించును. రహ్మానియ్యత్ ద్వారా అనుగ్రహించబడిన వస్తువులు రహీమియ్యత్ నుండి కూడ భాగంను పొందును. ఫలితముగా దుఆల ఆమోద దృశ్యాలను తిలకించును.

మరల ఈ ఆంశమును వివరముగా తెలిఇయజేస్తూ ఈ విధముగా తెలిపారు: " ఇయ్యాక నఅబుదూ తెలియజేయునదేమనగా, ఓ సకల లోకాల సంరక్షకుడా! నీవు ముందుగా అనుగ్రహించిన అనుగ్రహాలను వృధా చేయలేదు, నాశనం చేయలేదు. అదే విధముగా ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్‌లో మానవుడు అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన దివ్యజ్ఞానం యాచించవలెను. ఎందుకనగా అతని అనుగ్రహం, కరుణా మానవునికి చేయుతను అందించనిచో బలహీన మానవుడు ఆంధాకారంలో, చిమ్మని చీకట్లో చిక్కుకొని పోతాడు. ఫలితముగా అతడు దుఆలే చేయలేడు. " అల్లాహ్ తాలా అనుగ్రహం. అతడే మార్గదర్శనం చేస్తాడు. అతడే సహాయాన్ని అందిస్తాడు. వాస్తవానికి చూసుకున్నచో మానవుడు బలహీనుడు. అతడు ప్రాపంచికతలోనే మునిగిపోయి ఉంటాడు. ప్రాపంచిక చిక్కులలో చిక్కుకొని ఉంటాడు. అందుకే అతనికి దుఆ చేయు అవకాశం లభించదు. " అందుకే మానవుడు రహ్మానియ్యత్ యొక్క అనుగ్రహం ద్వారా అతనికి లభించునట్టి దేవుని అనుగ్రహాలను మానవుడు ఉపయోగిస్తూ దుఆలు యాచించకుండా ఏ పనిలో కూడ సఫలీకృతుడు కాలేడు. " మొత్తానికి మానవుడు ఆంధాకారంలో నుండి బయటికి తీయాలని అల్లాహ్ తాలాతో దుఆలు చేయాలి.

మరల ఇలా తెలిపారు: "చాలా క్రితం నేను ఆంగ్లేయుల చట్టంలో చూశాను. తఖావి (అప్పు)కోసం మానవుడు తప్పకుండ ఏదో ఒక వస్తువును తాకట్టు పెట్టవలసి ఉంటుంది. " తఖావి అనగా వ్యవసాయపరమైన ఋణం, దీనిని రైతులు తీసుకుంటారు. ఇక్కడ కూడ అప్పులు తీసుకుంటారు. దానిని మోర్టగేజ్ అని అంటారు. మధ్యవర్తిగా కొంత ధనమును ముందు చెల్లించవలసి ఉంటుంది లేదా ఎవరైన పూచికత్తు ఇవ్వవలసి

ఉంటుంది. లేదా సామాగ్రిని చూపించవలసి ఉంటుంది. ఏదో ఒక పనిని చూపించవలసి ఉంటుంది. పనులు నడుస్తున్నట్లుగా చూపించవలసి ఉంటుంది. " అదే విధముగా సృష్టి ధర్మమును చూసినట్లయితే మనకు ముందుగా లభించిన వాటితో మనం ఏం సాధించాము?.ఒకవేళ తెలివి తేటలు, కన్నులు, చెవులు ఉన్నప్పటికి మనం మోసపోకుండా ఉండి, పిచ్చితనం వైపు వెళ్ళకుండా ఉన్నచో దుఆలు చేసినచో ఇంకా అధికముగా దైవానుగ్రహములు లభించును. " ఒకవేళ అన్ని వస్తువులు మానవునికి లభించినచో, అల్లాహ్ తాలా అనుగ్రహించినట్టి అనుగ్రహాలను చూసి విర్రవీగకుండా ఉంటూ, అల్లాహ్ తాలా నీవే మాకు వీటిని అనుగ్రహించావు అని దుఆలు చేసినచో అల్లాహ్ తాలా ఇంకా అధికముగా అనుగ్రహించును. "అలా కానిచో దురదృష్టం మరియు ఎడబాటు తప్పదు." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 128-131, ఎడిషన్ 1984).

ఒకవేళ అనుగ్రహాలను సరిగా వినియెగించుకోనిచో దుఆలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. పైగా దురదృష్టం, ఎడబాటు మానవునికి చేకూరును. కావున మనం ఈ విషయంలో చాలా ఆలోచించి ప్రయత్నించాలి. మరల వారు ఇలా తెల్పుచున్నారు: "సృష్టి ధర్మములో దుఆల ఆమోధానికి ప్రత్యర్థిత్వం గలదు. ప్రతి కాలంలో అల్లాహ్ తాలా ఇందుకు కావలసిన సజీవ సంకేతమును అవతరింపజేస్తాడు. అందుకోసమే అతడు ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీనా అన్అమ్త అలైహిం (ఫాతిఆ:6) అనే దుఆను నేర్పించాడు. ఇది దేవుని ఆకాంక్ష, సృష్టి ధర్మం. దీనిని ఎవరు కూడ మార్చలేరు. ఇహ్దినస్సిరాతల్ముస్తఖీమా అనే దుఆలో మన ఆచరణలను సంపూర్ణ స్థాయికి, పరిపూర్ణ స్థాయికి చేర్చుము అని అర్థం గలదు. " మా కర్మలను పరిపూర్ణం చేయుము, సంపూర్ణం చేయము. " ఈ పదాలను పరిశీలన దృష్టితో చూసినచో తెలియునదేమనగా, బాహ్యముగా సూత్ర ప్రాయముగా దుఆలు చేయండని ఇందులో ఆదేశించడం జరిగింది. " బాహ్యముగా కూడ దుఆలు చేయండననే ఆదేశం గలదు. " సన్మార్గంతో కూడిన మార్గదర్శనంను యాచించమని బోధించడం జరిగింఇ." ఇది చాల ముఖ్యం. ఇదే ఆ విషయాన్ని సూచిస్తున్నది. " కాని ఆ దుఆకు ముందు ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ (ఫాతిఆ: 5) దుఆను నేర్పించి దాని నుండి ప్రయోజనంను పొందుము అని తెలుపడం జరిగింది. అనగా సన్మార్గంలో నడుచుట కొరకు అనుగుణమైన శక్తుల సహకారమును తీసుకొని దైవ సహాయ సహకారములను యాచించవలెనని గలదు." ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ తెల్పునదేమనగా, ఒకవేళ సన్మార్గమును పొందవలసినచో అల్లాహ్ తాలా మీకు అందించినటు వంటి శక్తులను ఉపయోగించుకుంటూ సన్మార్గంలో నడుచుట కొరకు అల్లాహ్ తాలాతో సహాయ సహకారములను యాచించవలెను. " మొత్తానికి బాహ్యపరమైన సాధనాలను ఉపయోగించడం కూడ చాలా ముఖ్యం. వాటిని వీడువారు అనుగ్రహాలను తిరస్కరించిన వారగుదురు. " సత్కార్యములను కొనసాగించడం కోసం కూడ అల్లాహ్ తాలాతో సహాయ సహకారములను యాచించవలెను. మరల ఇలా తెలిపారు: మనకు "దుఆ చేయుటకు నాలుకను అనుగ్రహించాడు" అల్లాహ్ తాలా " తద్వారా మనోభావాలను, ఆలోచనలను వ్యక్త పర్చవచ్చును." మరల ఇలా తెలిపారు: " అదే విధముగా మనస్సులో చింతన , ఆవేధన భరిత స్థితులను కూడ స్థిరపర్చినాడు. ఆలోచించడానికి, గ్రహించడానికి కావలసిన శక్తులను అనుగ్రహించాడు. కావున గుర్తుంచుకొనుము. ఒకవేళ మనం ఆ శక్తులను, సామర్థ్యములను ఖాళీగా వదిలి వేసి దుఆలు చేసినచో అట్టి దుఆలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. ఎందుకనగా మనకు ముందుగా అనుగ్రహించబడిన వాటి నుండి ఎలాంటి ప్రయోజనాన్ని పొందనప్పుడు తరువాత అనుగ్రహించు వాటితో ఎలాంటి ప్రయోజనాన్ని పొందగలము. అందుకోసమే ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ కంటే ముందు ఇయ్యాక నఅబుదూ లో నీవు మాకు అనుగ్రహించిన మొదటి అనుగ్రహాలను శక్తులను మేము వృధా చేయలేదు, నాశనం చేయలేదు అని మనకు నేర్పించడం జరిగింది. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, రహ్మానియ్యత్ యొక్క ప్రత్యేకత ఏమిటనగా, అది రహీమియ్యత్తో ప్రయోజనం పొందుటకు అర్హులను చేయును. ఇందుకోసమే అల్లాహ్ తాలా ఉద్ఊని అస్తజిబులకుం (మోమిన్ :61) లో ఇవి కేవలం మాటలకే పరిమితం కాదు. మానవ స్వభావం దీనినే కోరుకుంటుంది అని తెలుపడం జరిగింది. యాచించడం మానవుని ధర్మం. ఎవరైతే అల్లాహ్ తాలాను యాచించరో వారు దుష్టులు అనబడుతారు. " అనగా అల్లాహ్ తాలాను యాచించు ప్రయత్నంలో ఉండని వారు దుష్టమానవుడు అవుతాడు. " దుఆ ఎంత గొప్ప సంతృప్తినిచ్చు స్థితి అనగా దాని అనుభూతిని, ఋగ్మతలను నేను ప్రపంచానికి ఎలా తెలియజేయాలో విచారం కల్గుతుంది. అది కేవలం అనుభవించడం ద్వారానే దాని అనుభూతి తెలుస్తుంది. సారంశమేమనగా, దుఆల ఋగ్మతల ద్వారా ముందుగా సత్కార్యములను, మరియు సిద్ధాంతములను పుట్టించుకోవాలి. ఎందుకనగా ఏ వ్యక్తి అయితే సిద్ధాంత పరంగా సరిగా ఉండడో అతడు సత్కార్యములు చేసి చూపలేడు. ఒకవేళ అతడు దుఆ చేసిన కూడ దేవున్ని పరీక్షించునట్లు చేయును. మొత్తానికి తెల్పునదేమనగా, ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ (ఫాతిఆ:6)లో దుఆలో మా సత్కార్యములను సంపూర్ణ, పరిపూర్ణ స్థాయికి చేర్చుము అని భావం గలదు. మరల సిరాతల్లజీనా అన్అంత అలైహింలో (ఫాతిఆ:7)లో ఇంకా ఎక్కువ వివరణ గలదు. అదేమనగా మేము నీ అనుగ్రహంను పొందిన వారి సన్మార్గమును యాచిస్తున్నాము, మరియు శపించబడిన వర్గీయుల నుండి వారి దుష్కర్మల వలన దైవాగ్రహానికి బలి అయినా వారి మార్గం నుండి మమ్ము రక్షించుము. చివరిగా జ్వాల్లీన్ అని తెల్పుచూ నీ సహాయ సహకారములు లభించక దారి తప్పిన వారి నుండి కూడ మమ్ములను కాపాడుము అని బోధించడమైనది. " (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 199-200, ఎడిషన్ 1984).

నీ సహాయ సహకారములు లేనిచో మేము దారి తప్పుతాము. కావున మేము దారి తప్పకుండా చూడుము. ఈ విధముగా అర్థం చేసుకుంటూ ఫాతిఆ అధ్యాయమును పఠిస్తూ దుఆలు యాచించవలెను.

మరల వారు దుఆ కోసం బాహ్య సాధానల ఆవశ్యకతను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: వినండి!. ఏ దుఆ కొరకు ఉద్ఊని అస్తజిబులకుం (మోమిన్:61) అని తెలుపడం జరిగిందో దాని కోసం స్వచ్ఛమైన మనస్సు కావలెను. ఒకవేళ ఆ ఆవేధనలో, చింతనలో స్వచ్ఛమైన మనస్సు లేనిచో అది కేవలం పదాల ఉచ్చరణ కంటే తక్కువేమి కాదు. సాధనాల అవసరమే లేదు అని మరి కొందరు వాదిస్తుంటారు. ఇదొక తప్పుడు ఆలోచన. ధర్మశాస్త్రము సాధనాల ఉపయోగమును నివారించలేదు. నిజం చెప్పదలచినచో దుఆ ఒక సాధనము కాదా?. లేక సాధన ప్రయసాలు దుఆలు అనబడవా?. సాధనాలను అన్వేషించడం కూడ ఒక దుఆయే. దుఆ స్వయముగా ఒక గొప్ప సాధనాల మహిమ. మానవుని బాహ్యరూపరేఖలు, అతని రెండు చేతులు, రెండు కాళ్ళు పరస్పరం ఒకటి మరొకదానికి సహకరించుకోవడం ఇదొక సృష్టి మహిమ. మానవునిలోనే ఈ దృశ్యాలు కనివిందు చేసినచో మరి తఅవనూ అలల్ బిర్రి వత్తఖ్వా (మాఇదాహ్:3) యొక్క భావాన్ని అర్థం చేసుకోవడంలో ఎందుకు కష్టమవుతుందో ఆశ్చర్యమేస్తుంది.

ఆc! నేను తెల్పునదేమనగా సాధానలను కూడ దుఆల ద్వారనే అన్వేషించడం ప్రారంభించుము. పరస్పరం సహకారంతో, నేను మీ శరీరంలోనే అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన ఒక పరిపూర్ణమైన వ్యవస్థను చూస్తున్నప్పటికి మీరు దానిని ఎందుకు తిరస్కరిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. అల్లాహ్ తాలా సాధనాలను ఇంకా స్పష్టము చేసి, వివరణాత్మకముగా ప్రపంచం ముందు తెలియపర్చడానికి ప్రపంచంలో ప్రవక్తల పరంపరను ప్రారంభించాడు. అల్లాహ్ తాలా ఇందుకు సర్వశక్తిమంతుడు. అతడు కోరుకున్నచో ఆయా ప్రవక్తలకు ఏ ఇతరుల సహాయ సహకారాలు లేకుండానే సఫలీకృతులను చేయు శక్తిని కల్గియున్నాడు. అయినా కూడ ఒకానొక సమయంలో వారు మన్ అన్సారి ఇలల్లాహ్ (సఫ్:15) అని పిలుపునిచ్చుదురు. వారు ఏమైన నిస్సహాయత వలన సహాయాన్ని ఆర్జించుచున్నారా?. కాదు. మన్ అన్సారి ఇలల్లాహ్ అని పిలుపునిచ్చుటలో కూడ ఒక వైభవం ఉంటుంది. వారు ప్రపంచానికి సాధనాల ఆవశ్యకతను తెలియజేయాలని చూస్తుంటారు." ప్రాపంచిక సాధనాలను కూడ సమకూర్చుకోవడం తప్పనిసరి. "ఇది కూడ దుఆలో భాగమే. అలా కానిచో అల్లాహ్ తాలాపై వారికి పూర్తి విశ్వాసం మరియు అతని వాగ్దానాల పట్ల పూర్తి నమ్మకం ఉ






**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ంటుంది. అల్లాహ్ తాల యొక్క వాగ్దానం ఇన్నా లనన్ సురు రుసులనా వల్లజీన ఆమనూ ఫిల్ హయతిద్దునియా (మోమిన్:52)" అనగా మేము మా ప్రవక్తలకు మరియు వారిని విశ్వసించువారికి తప్పకుండా ఈ ప్రపంచంలో సహాయ సహకారములను అందించెదము. మరల ఇలా తెలిపినారు: " ఇదొక ఖచ్చితమైన, దాటవేయలేని వాగ్దానం. నేను తెల్పునదేమనగా, దేవుడు ఎవరి మనస్సులోనైన సహాయం చేయాలనే ఆలోచనలు కల్పించనిచో ఎవరు ఎందుకని సహాయంను అందిస్తుంటారు. " (మల్పూజాత్ సంపుటి 1, పుట 168–169, ఎడిషన్ 1984).

కావున అవతార పురుషులకు కూడ సాధనాల ఆవశ్యకత ఉంటుంది. అయినా కూడ వారు అల్లాహ్ తాలా ముందు మోకరిల్లుతారు. ఫలితముగా అల్లాహ్ తాలాయే వారికి సాధనాలను సమకూర్చుతాడు. ప్రజల మనస్సులో నాటుతాడు. సహాయకులను ఏర్పాటు చేస్తాడు. ఫలితముగా వారు వారి కార్యదీక్షతను ముందుకు తీసుకవెళ్ళువారు అవుతారు.

దుఆను ఆధారం చేసుకొని నమాజ్ యొక్క లక్ష్యము, ప్రాధాన్యతలను గూర్చి వారు (అ) ఇలా తెల్పుచున్నారు: " నమాజ్ యొక్క ముఖ్యోద్దేశం, సారంశం దుఆయే. దుఆలు చేయడం అల్లాహ్ తాలా యొక్క ధర్మానికి పూర్తి అనుకూలముగా ఉంటుంది. ఉదా॥ మనము సాధారణ ముగా చూస్తూనే ఉంటాము. పిల్లలు ఏడ్చినప్పుడు అరిచినప్పుడు వారి తపన వలన తల్లులు ఏ విధముగా ఆవేధన చెందుతూ పాలు త్రాగిస్తుంటారో చూడండి. దైవత్వం మరియు దాస్యత్వంలో కూడ ఇలాంటి ఒక అనుబంధం గలదు. దానిని అందరు అర్థం చేసుకోలేరు. ఎప్పుడైతే మానవుడు దేవుని ఆస్థానంలో ఏడుస్తుంటాడో, ఎంతో వినయ విధేయతలతో మోకరిల్లు తుంటాడో, అతని ఆస్థానంలో తన ఇబ్బందులను విన్నవించుకుంటాడో, అతని నుండే తన అవసరాలను యాచిస్తుంటాడో అప్పుడు దైవత్వం కరుణామయమై ఉత్తేజంతో అట్టి వ్యక్తిని కనికరిస్తుంది. అల్లాహ్ తాలా అనుగ్రహం, కరుణల వలన పాలు కూడ ఒక రోధనను కోరుకుంటాయి. అందుకే అతని సన్నిధిలో కన్నీరు కారుస్తున్న కన్నులతో మోకరల్లవలెను. " (మల్పూజాత్ సంపుటి 1, పుట352, ఎడిషన్ 1984).

మరల వారు ఇలా తెలిపారు: "దేవుని సన్నిధిలో రోధించడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని కొందరు భావిస్తుంటారు. ఇది ముమ్మాటికి తప్పుడు ఆలోచన." అలా కాదు. "ఇలాంటి వారు అల్లాహ్ తాలా ఉనికిని, అతని విశిష్ట లక్షణాలను, అతని శక్తి సామర్థ్యములపై విశ్వాసాన్ని కోల్పోతుంటారు. ఒకవేళ వారిలో నిజమైన విశ్వాసం ఉన్నచో వారు ఇలా మాట్లాడడానికి సహసించరు. ఎవరైన అల్లాహ్ సన్నిధికి వచ్చినచో, ఆపై అతడు స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తం చేసుకొన్ని మోకరిల్లినచో అల్లాహ్ తాలా అలాంటి వారిపై ఎల్లప్పుడు తన అనుగ్రహాలను కురిపిస్తుంటాడు. ఎవరో నిజాన్నే తెలిపారు:

అర్థం: ఎవరైన అభిమానంలో పడిపోయినచో అతనిని కనుకరించని ప్రేమికుడు ఉండునా?. ఓ వ్యక్తి బాధయే లేదు. వాస్తవానికి వైద్యుడు అందుబాటులోనే ఉన్నాడు.

"మీరు అతని సన్నిధికి స్వచ్ఛమైన మనస్సుతో వెళ్ళాలని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు. కేవలం నిబంధన ఏమిటనగా, అతనికి అనుగుణముగా నిన్ను నీవు మలుచుకో. దేవుని సన్నిధికి తీసుకవెళ్ళునట్టి స్వచ్ఛమైన మార్పును నీలో ఏర్పర్చుకో. నేను మీకు నిజాన్ని తెల్పుచున్నాను. దేవుని చిత్రాతి విచిత్రమైన అద్భుతాలు గలవు. వాటిలో అనంతమైన అనుగ్రహాలు, శుభములు ఉన్నాయి. కాని వాటిని తిలకించుటకు అభిమాన పూర్వపు కన్నులు కావాలి. ఒకవేళ స్వచ్ఛమైన అభిమానం ఉన్నచో అల్లాహ్ తాలా అనేకనేక దుఆలను ఆమోదిస్తాడు. పైగా సహాయాన్ని అందిస్తాడు. "

(మల్పూజాత్ సంపుటి 1, పుట352–353, ఎడిషన్ 1984).

మరల వారు ఇలా తెల్పుచున్నారు: "విశ్వాసులను ప్రశంసిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. యజ్కురూన ల్లాహ ఖియామవ్ వఖూదన్ వఅలా జునూబిహిం వయతఫక్కరూన ఫి ఖల్కి స్సమావాతి వల్ అర్జి రబ్బనా మా ఖలఖ్త హాజా బాతిలన్ (ఆలే ఇమ్రాన్:192) అనగా విశ్వాసులే అల్లాహ్ తాలాను నిలబడినప్పుడు, కూర్చున్నప్పుడు, పడుకున్నప్పుడు స్మరించుకుంటారు.

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

భూమ్యాకశములలో ఉన్నటు వంటి అద్భుతాలను పరిశీలిస్తుంటారు, పరిశోదిస్తుంటారు. వారిపై సృష్టియొక్క ఆంతర్యములు బహిర్గతం కాగానే వారు ఇలా అంటారు. ఓ అల్లాహ్! నీవు వీటిని అనవసరముగా సృష్టించలేదు. అనగా విశ్వాసులు ప్రత్యేకించిన విశ్వాసులు. ఖళాశాస్త్రజ్ఞులు, ఖగోళ శాస్త్రజ్ఞులు చూసినట్లుగా చూసి ఖాళీగా కూర్చోరు. ఉదా॥ భూమి ఈ ఆకారంలోనే ఉన్నది అని, దాని కక్షలు ఈ కోణంలో ఉన్నాయని, దానికి ఇంతటి ఆకర్షణ శక్తి ఉన్నదని, సూర్యునికి, చంద్రునికి, మరియు నక్షత్రాలతో ఈ భూమికి ఫలాన ఫలాన అనుబంధాలు ఉన్నాయని తెల్పి మౌనంగా కూర్చుండిపోరు. వారు ఆ ఖళా ఖాండమును చూసి, దాని ప్రత్యేకతలను ఆధ్యాయనం చేసి దాని సృష్టికర్తను వైపు మళ్ళుచు తమ తమ విశ్వాసాలను పటిష్టం చేసుకుంటారు."

(సుర్మచష్మా ఆరియా, రుహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 191–192).

అనగా విజ్ఞానాన్ని పొందిన తరువాత అల్లాహ్ తాలా వైపు మోకరిల్లుతారు. నేను ముందుగా తెల్పినట్లుగా తమ విశ్వాసాన్ని పటిష్టం చేసుకుంటారు. ఇదే ఒక విశ్వాసి యొక్క ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేకత.

ఈ కొన్ని విషయాలను నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఇచ్చినటు వంటి ఖజానాలో నుండి మీ ముందు చదివి వినిపించాను. వీటి ద్వారా దుఆ యొక్క ప్రాధాన్యత మరియు వివేకం, దుఆను యాచించు విధానం, దుఆల తత్వాలపై కొంత మేరకు అవగాహన కల్గింది. ఒకవేళ మనం దీనిని అర్థం చేసుకున్నచో మనం జీవితాలలో ఒక విప్లమే వస్తుంది. దేవుని తో ఏర్పడునట్టి ఒక అనుబంధములో కూడ ఒక ప్రత్యేకత ఏర్పడుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందువారము అవుతాము. కావున మనం ఈ రమజాన్ మాసంలో అల్లాహ్ తాలా సామిప్యంను పొందుటకు అధికముగా ప్రయత్నించవలెను. తమ తమ విశ్వాసాలను పటిష్టం చేసుకోవలెను. దుఆల వాస్తవికత మరియు వాటి తత్వాలను అర్థం చేసుకొను వారలము కావలెను. తమ కర్మలను సంస్కరించుకొను వారలము కావలెను. అల్లాహ్ తాలా సన్నిధిలో దుఆలు ఆమోదింపబడు వారి వర్గంలో మనం కూడ చేరవలెను. ఈ రమజాన్ అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చడంలో, ఆధ్యాత్మిక అనుబంధాన్ని పెంచుకోవడంలో, ఆధ్యాత్మిక స్థితిగతులలో ఒక విప్లవాన్ని సృష్టించునది కావలెయును.

మీ సోదరుల కోసం దుఆలు చేయండి, గతంలో కూడ నేను దుఆలు చేయండి అని ప్రోత్సహించాను. పాకిస్తాన్‌లో ఉన్నటువంటి మరియు అల్ జజాయిర్‌లో ఉన్నటువంటి మరియు ప్రపంచములో ఉన్నటు వంటి అహ్మదీయులందరి కోసం, ఏదో ఒక సమస్యలో ప్రత్యేకించి జమఅత్ ఇబ్బందులలో చిక్కుకున్న వారి కోసం దుఆలు చేయండి. పాకిస్తాన్‌లో రోజుకో ఘటన జరుగుతున్నది. అక్కడి అహ్మదీయులను ఏదో ఒక విధముగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అందుకోసమే ప్రత్యేకించి వారి కోసం దుఆలు చేయండి. అదే విధముగా అల్ జజాయిర్‌లో మరల అహ్మదీయులపై వ్యాజ్యములను తెరువబోతున్నారు. అల్లాహ్ తాలా వారిని కాపాడుగాకా!.

ఇతరుల కోసం దుఆలు చేయడం వలన మన దుఆలు కూడ ఆమోదించబడుతాయి. ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇతరుల కోసం దుఆలు చేయువారి కోసం దేవదూతలు కూడ దుఆలు చేస్తుంటాయి. ఇలా జరుగుచున్నచో ఇది ఎంతో లాభదాయకమైన వ్యాపారమో ఆలోచించండి. కావున మనం ప్రత్యేకించి కేవలం మన కోసమే గాకుండా ఇతరుల కోసం కూడ చాలా ఎక్కువగా దుఆలు చేయాలి. అల్లాహ్ తాలా మనందరికి ఈ రమజాన్ మాసంలో ఇందుకు అవకాశాలు కల్పించుగాకా! (ఆమీన్).

**దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:**

సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అన్నపానియాల సేవన నుండి దూర ముండడమే ఉపవాసం అనబడదు. అందుకు అన్ని రకాల అనవసర విషయాలను మాట్లాడడం, అశ్లీలతను చర్చిచడం వంటి వాటిని వదిలి వేయడం అనే అర్థం కూడ ఉపవాసంలో గలదు.

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

కావున ఓ ఉపవాస దీక్షులారా! ఒకవేళ ఎవరైనా మిమ్ములను దూషించినను, రెచ్చగొట్టినను, అతనితో నేను ఉపవాస దీక్షను పాటిస్తున్నానని తెల్పుము. ఎవరైతే ఉపవాస దీక్షలో ఉండి కూడ దూషించడం, ద్వేషించడం చేయుదురో వారి ఉపవాసం కేవలం ఆకలి దప్పికలతో ఉండడమే అనబడుతుంది. ఫలితముగా వారికి ఎలాంటి ప్రయోజనము చేకూరదు.

రమజాన్ మాసపు మొదటి 10 రోజులు కరుణా ప్రపూర్ణతతో కూడినవి.

రెండవ 10 రోజులు క్షమాభిక్షను యాచించునవి.

మూడవ 10 రోజులు నరకం నుండి మోక్షమును చేకూర్చునవి.

చివరి 10 రోజులలో ఈ దుఆను అధికముగా చదువవలెను.

**అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్, తుహిబ్బుల్ అఫ్వ్వ, ఫ'అఫు అన్నీ.**

(నూరుల్ ఇస్లాం శాఖ)

---

1, **బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్అమ్త అలైహిం, ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్థింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

2, **రబ్బనా అఫ్రిఘ్ అలైనా సబ్రన్ వ సబ్బిత్ అక్దామనా వన్సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము. **(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**3, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్హదైతనా వ హబ్లనా మిల్లదున్కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**4, అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**5, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్కుల్లి జన్బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**6, సుబ్హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**7, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**8, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్ని,వన్సుర్ని, వర్ హమ్ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**9, రబ్బనా అఘ్ఫిర్లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్దామనా వన్సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**10, యా రబ్బి ఫస్మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్జుజ్ వాదక, వ అన్సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

## సద్కతుల్ ఫితర్ చెల్లింపులు:-

అల్ హందులిల్లాహ్, శుభప్రదమైన రమజాన్ మాసం ఏప్రిల్ రెండవ వారం నుండి ప్రారంభమైనది. ఇస్లాంలో ఫిత్రాన చెల్లించుటకు ఒక ప్రామాణికం గలదు. అదేమనగా ఒక సాఅ అనగా 2 కిలోల 750 గ్రాముల ధాన్యము. కావున జమాఅత్ సభ్యులు ఈ ప్రామాణికమును అనుసరించి రమజాన్ మాసపు మొదటి లేదా రెండవ దశకంలో సద్కతుల్ ఫితర్ చెల్లించుటకు ప్రయత్నించగలరు.

భారతదేశంలో ఉన్నటు వంటి వివిధ రాష్ట్రాలలో గోదుమలు, భియ్యం రేట్లు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధముగా ఉన్నందున ప్రాంతీయ ధరలకు అనుగుణముగా ఫిత్రానా ను చెల్లించగలరు. ఆంధ్రా మరియు తెలంగాణ ప్రజలకు ఈ సంవత్సరం సద్కతుల్ ఫితర్ ఒక్కొక్కరికి 80/-గా నిర్ణయించడం జరిగింది. కావున జమాఅత్ సభ్యులందరు తప్పకుండా చెల్లించగలరు.

మీ మీ ప్రాంతములో పేదవారు, నిస్సహాయులు ఉన్నచో వసూలు చేసిన సద్కతుల్ ఫితర్ నుండి 90% వరకు ప్రాంతీయ మజ్లిస్ ఆమిలా నిర్ణయం మేరకు వారి కొరకు ఖర్చు చేయవచ్చును. మిగిలిన 10% నగదును తప్పకుండా మర్కజ్‌కు పంపించగలరు.

ఫిత్రానా నగదును మస్జిద్ మరమతుల కొరకు ఖర్చు చేయుటకు ఎట్టి పరిస్థితులలో అనుమతి ఉండదు.

| హదీస్ వాఖ్యములు | **"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"** (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 13, MAY 2021 Issue No. 19.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

అల్లాహ్ తాలా తన భక్తులపైన కరుణను కురుపించును. కాని మానవుడు ఎప్పుడైతే చట్టమును అతిక్రమించునో అప్పుడే అతని ప్రకోపానికి లేదా శిక్షకు అర్హుడు అగును. చిన్న చిన్న తప్పిదములను అల్లాహ్ తాలా మన్నించుచుంటాడు. కాని తప్పిదములు హద్దులు మీరినచో అప్పుడు అల్లాహ్ తాలా యొక్క న్యాయ లక్షణము లేదా రెండవ లక్షణము తన కర్తవ్యమును నెరవేర్చుకొనుచు పోవును. సాధారణముగా అల్లాహ్ తాలా కరుణ అన్నింటిని ఆవహించి యున్నది. కావున చట్టమును అతిక్రమించిన వారిని శిక్షించవలసి వచ్చినను కొన్ని సంధర్భములలో అల్లాహ్ తాలా వారిపై దయ చూపి మన్నించును. గుర్తుంచు కొనవలసిన విషయం ఏమనగా ఇది విశ్వాసుల స్థితి కాదు. స్వచ్ఛమైన విశ్వాసులది చాలా ఉన్నతమైన స్థానం. విశ్వాసం ఆశించునది ఏమనగా తన విశ్వాస స్థితులను చక్కదిద్దుకొనుచు, అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారం నడుచుకొనుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నము చేయవలెను. మానవ బలహీనతల వలన పాపములు జరిగినను ఒక వేళ ప్రగాఢమైన విశ్వాసమున్నచో అట్టి పాపములను అల్లాహ్ తాలా తన దయతో కప్పిపుచ్చును. నేను గత జుమా ప్రసంగములో తెలిపినట్లు మానవుడు పాపపు కార్యములలో హద్దులు మీరుచు అల్లాహ్ తాలా కరుణ చాలా విశాలమైనదని ప్రగల్భాలు పలికినచో అట్టి వారి అవసరం లేకుండును. అంతేగాకా ఈ ప్రగల్భాలే అల్లాహ్ తాలా కు ప్రకోపమును కల్గించును. అల్లాహ్ తాలా కరుణ ఎలా పాపములను కప్పిపుచ్చును అను విషయమును గూర్చి ఒకచోట హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ప్రస్థావించిరి.

“వాస్తవానికి హెచ్చరికలో ఎలాంటి వాగ్దానముండదు. అల్లాహ్ తాలా శక్తివంతుడు కావున కేవలం పాపాత్మున్ని శిక్షించు విషయంను గూర్చియే యుండును. మరియు ఆ అధికారం వలనే కొన్ని సంధర్భాలలో తన సూవార్తవాణి గ్రహితలకు కూడ అట్టి విషయమును తెలియజేయును. అనగా సూవార్త వాణి అందజేయు తన అనుగ్రహ ప్రియులకు, ప్రవక్తలకు మొ॥ వారికి ఫలానా వ్యక్తి హద్దులు మీరు చున్నాడు నేను అతనిని శిక్షించెదను అని తెలియజేయును. అప్పుడు పరిస్థితి ఏ విధముగా యుండును. మరల ఆ పాపాత్ముడు తప్పును తెలసుకొని, దైవ సన్నిధిలో ఆక్రంధనలు చేయుచు పాపవిమోచనం కొరకు ప్రాధేయ పడినచో అప్పుడు అల్లాహ్ తాలా కరుణా లక్షణము శిక్షించు లక్షణముపై ఆధిక్యత సాధించును. కొన్ని సంధర్భాలలో సమాచారం తెలియజేయడం జరుగును, వారిని శిక్షించడం కూడ జరుగును. మరికొన్ని సంధర్భాలలో నిర్ణయించినను, ఆచరించదల్చినను ఒకవేళ ఎవరి గూర్చి నిర్ణయించబడినదో ఆ వ్యక్తి తప్పును తెలసుకొని, క్షమించమని ప్రాధేయపడినచో అతను శిక్ష నుండి కాపాడబడుతాడు. మరల తెలుపుచు అప్పుడు అల్లాహ్ తాలా కరుణ లక్షణము ప్రకోప లక్షణముపై ఆధిపత్యము చెందును. ఆ ప్రకోపాన్ని తనలోనే కలుపుకొని నిర్వీర్యం చేసుకొనును. దానిని కప్పిపుచ్చును, దానిని కనివించ కుండ చేయును. అల్లాహ్ తాలా క్షమించును. عَذَابِىْ اُصِيْبُ بِهٖ مَنْ اَشَآءُ وَرَحْمَتِىْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ఇదియే ఈ సూక్తి యొక్క భావం. అనగా رَحْمَتِىْ وَسِعَتْ كُلَّ شَيْءٍ.”

(తోఫ గజ్నవియా, రూహాని ఖజాయిన్, సంపుటి 15, పుట; 537)

నా కరుణ ప్రకోపమును జయించును. అని అల్లాహ్ తాలా నుడివెను.

కావున నేరస్థులను కూడ వారి పశ్చత్తాపము, క్షమాపణల వలన క్షమించును. హద్దులు దాటిన వారిని శిక్షించుటకు సిద్ధమైనను వారిని కూడ క్షమించును.

మరల ఇలా తెల్పిరి. శిక్ష అనివార్యమైన నేరస్థులను కూడ వారు విలపించినప్పుడు అల్లాహ్ తాలా వారిని క్షమించును. అంతేగాకా కొందరిని శిక్షించు విషయంను తన సత్పుర్షులకు తెలిపినప్పుడు (నేను తెల్పినట్లు) నేరస్తుని విలాపన, రోధన, కన్నీరు, ఆవేదన, క్షమాపణ యాచన అల్లాహ్ తాలా కరుణను ఆకర్శించును. ఏది ఏమైనప్పటికిని దైవ చట్టమును ఉల్లఘించి, అనంతరం రోధించి దైవ కరుణను ఆకర్శించుట ఒక విశ్వాసికి తగదు. విశ్వాసులను గూర్చి మరో ఉదాహారణ గలదు. ఆ రెండవ ఉదాహరణ కర్మల నిబంధనలతో ముడిబడి యున్నది. మరియు ఆ వాగ్దానము సత్కార్యాములు చేయుచు, నిష్టాపరతను అవలంభించు వారి కొరకై కేటాయించబడి యున్నది. అందుకే అల్లాహ్ తాలా ఇలా తెలిపెను. اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ (అల్ ఆరాఫ్ ; 57) అనగా అల్లాహ్ తాలా కరుణ ఉపకారులకు సమీపంలోనే ఉన్నది.

ముహ్సిన్ అనగా ఇతరులతో శ్రేష్ఠముగా వ్యవహరించు వారు. నిష్టాపరతను అవలంభించు వారు, విద్యావంతులు, అల్లాహ్ నుండి అందిన షరతులన్నింటిని పాటించు వారు. అందుకే అల్లాహ్ తాలా కేవలం వివేకవంతులైన, మరియు తప్పులు చేయని వారికి, మరియు తమ పాపముల వలన దేవుడు శిక్షించుతాడు అని భయ భ్రాంతులు చెందేవారికి, మరియు తమ పాపములకు ప్రతిఫలం గూర్చిన భయం వలన తమ హృదయంలో పదే పదే అల్లాహ్‌ను జ్ఞప్తి చేసుకునే వారికి తన కరుణ సమీపంలోనే ఉంటుందని తెలుపుచున్నాడు. తప్పు చేయడానికి భయపడే వారితో పొరపాటున ఏదేని తప్పు జరిగినచో వారు ధైవ భీతి చెందుచు అల్లాహ్ శరణంను కొరుకున్నచో అట్టి వారిపై కూడ అల్లాహ్ కరుణ కురిపించును. వారి ప్రార్ధనలు అంగీకరించబడును. అల్లాహ్‌పై ఎవరి ఒత్తిడి ఉండదు, తమ ప్రార్ధనలను తప్పకుండ స్వీకరించమని ఏ ఒక్కరు కూడ అతనిపై ఒత్తిడి చేయలేరు. తన కరుణ ఎల్లప్పుడు సత్కార్యాములు చేయు నిష్టాపరులతో, మరియు ధైవభీతితో తమ జీవితాన్ని కొనసాగించే వారితో, మరియు ఇతరులకు సహాయం చేయువారితో, మరియు ఇతరుల హక్కులను చెల్లించు వారితోనే ఉంటుందని, ఉండబోతుందని అల్లాహ్ తాలా పదే పదే తెలుపుచున్నాడు.

దుఆలు ఆమోదించ బడుటకు ఉపకారి అయి ఉండవలెను, ఉపకారి కూడ తన ఉపకార స్వభావాన్ని ముందుంచు కొనుచు వాస్తవమైన ఉపకారిగా తీర్చిదిద్దుకోవలెను. కావున ఇది సాధారణమైన అంశం కాదు. సాధారణ పనులు చేయుచు మానవుడు ఉపకారి కాజాలడు. ఆ స్థాయి పొందుటకు తన సత్కార్యాములను ఉన్నతమైన స్థాయికి చేర్చటం అని వార్యము. ఆం హ్రజత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం తెలిపిన ఉపకారి అర్ధంను క్షుణ్ణంగా పరిశీలించినచో మన ఆరాధనల స్థాయి ఇదియేనా? అని మనము తప్పక కలత చెందెదము. మనము చేయు ప్రతి పనిలో ఆంహ్రజత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం నిర్దేశించిన ప్రమానమును పాటించు చున్నామా? అనే సందేహాము మనకు కల్గుతుంది. మరి ఆ ప్రమాణము ఏమిటి? ఆం హ్రజత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం ఉపకారిని గూర్చి నిర్దేశించిన ప్రమాణం ఏమనగా ప్రతి పని చేయు చున్నప్పుడు తాను అల్లాహ్‌ను చూస్తున్నానని భావించుకొనువాడు ఉపకారి, లేదా కనీసం తాను చేయుచున్న ప్రతి పనిని అల్లాహ్ తాలా చూచుచున్నాడని భావించేవారే వాస్తవమైన ఉపకారులు.

కావున ఈ స్థితి మన ఆరాధనలలో మరియు మనము చేయు ప్రతి పని సమయంలో నెలకొన్నచో మన నుండి ఎలాంటి తప్పిదములు జరగవు. మరియు దైవభీతిలో ఎలాంటి ఆటుపోట్లు ఏర్పడవు. ఏనాడు కూడ ఇతరులతో చేడుగా ప్రవర్తించము. ఏనాడు కూడ ఇతరుల హక్కులకు భంగము కల్గించము. అంతేగాకా ఇతరులకు నష్టము చేకూర్చవలెనని, లేదా ఇతరుల హక్కులకు భంగము కల్గించ వలెనను ఆలోచనలు కూడ ఏనాడు మనకు కలుగవు. కావున మనము క్షుణ్ణంగా గమనించినచో ఇస్లాం అదేశాల ఆచరణను ఏ అంశం నుండి ప్రారంభించినా కూడ లేదా అల్లాహ్ తాలా యొక్క ఏ ఆదేశమును తీసుకొనిన లేదా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ఆజ్ఞనైన లేదా ఏ ఉపదేశమునైన చూసినచో అవన్నియు ప్రత్యక్షంగానైన, పరోక్షంగానైన కేవలం అల్లాహ్ హక్కులను, మరియు అతని భక్తుల హక్కులను నెరవేర్చుటను ప్రోత్సహించునవిగానే ఉండును. మన దుఆ స్వీకరించబడవలెనని, అల్లాహ్ కరుణకు అర్హులము కావలెయునని, అతని అనుగ్రహమును పొందవలెనని మనము చాలా ఆశిచుచుంటాము కాని ఆ స్థాయిని పొందుటకు అనుసరించ వలసిన ఆచరణలను మనము ఆచరించడం లేదు. లేదా మనలో చాలా వరకు ఆచరించడం లేదు. లేదా ఒక విశ్వాసి ఆచరించునట్లుగా మనము క్రమం తప్పకుండ ఆచరించడం లేదు. అల్లాహ్ తాలా కరుణామయమైన దశకం నుండి కొనసాగుతున్నామని మనము సంతోషపడుదుము. కాని మనము ఆ కరుణను పొందుటకు ఏ విధమైన ప్రయత్నములు చేయుచున్నామని లేదా ఎలాంటి ప్రయత్నములు చేయవలెనో అని ఆలోచించము. ఏదేని పాపము చేసినందుకు లేదా తప్పిదములకు విధించు శిక్ష నుండి తప్పించుకొనుటకు మనము కూడ పాపాత్ముల వలె, తప్పుడు పనులు చేయువారి వలె కొంత సమయము ఆర్తనాదాలు చేసి అతని కరుణను పొందుచు ఆ శిక్ష నుండి బయట పడుచున్నామా? లేదా తమను తాము ఉపకారిగా భావించుకొనుచు ఎల్లప్పుడు ధైవ భీతిని కలిగి యుంటానని వాగ్దానం చేయువారి ఘుబ, ఎల్లప్పుడు ఇతరులకు సహాయం చేయువారివలె, లేదా రమజాన్ మాసం వలన ఎల్లప్పుడు తమలో మార్పును ఆశించుచు ప్రయత్నించు వారి వలె, ప్రయత్నించిన వారి వలె తమ జీవనమును కొనసాగించు చున్నామా? స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమునకు ఏమి చేయవలసి ఉంటుంది?. అనే అంశంను గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు విషయాల వైపు మనకు శ్రద్ధను కల్పించడం జరిగింది.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz